# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 10

గురువారం, ఫిబ్రవరి 22, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## సింగరేణిలో 485 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్



**నేడు నోటిఫికేషన్ జారీ చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి ఆదేశాలు**


**హైదరాబాద్:** సింగరేణి సంస్థలో కొత్తగా 317 ఉద్యోగాలను నేరుగా... మరో 168 పోస్టులను అంతర్గతంగా భర్తీ చేసేందుకు గురువారం నోటిఫికేషన్లు జారీ చేయాలని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్తుశాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు జారీచేశారు. బుధవారం సింగరేణి ఉన్నతాధికారులతో సచివాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది సంస్థలో కారుణ్య నియామకాల కింద కనీసం మరో వెయ్యి ఉద్యోగాలను భర్తీ చేయాలని భట్టి సూచించారు. వీటికోసం పరీక్షలు పారదర్శకంగా జరగాలని, - మిగతా 2వ పేజీలో



# వనమేలు తల్లులకు జన నీరాజనం

- అష్టదిక్కులూ ఏకమై జనప్రవాహం
- మహానగరిని తలపిస్తున్న మేడారం
- జంపన్న వాగులో ఉప్పొంగుతున్న భక్తి పారవశ్యం
- పిల్లా జెల్లలతో తరలివస్తున్న కుటుంబాలు
- కొలువుదీరిన సాలరమ్మకు ఘనమైన మొక్కులు
- సమ్మక్క రాకకోసం లక్షలాది మంది ఎదురుచూపులు

ప్రతి ఆడబిడ్డా ఒక సమ్మక్కై శివమూగుతూ.. అమ్మవార్లను ఆహ్వానిస్తూ.. అడవి అంతటా ఆధ్యాత్మికత అలుముకున్నది.. కొలిచినవారి కొంగుబంగారమై నిలిచే సమ్మక్క-సారలమ్మ సన్నిధిలో జన ప్రవాహం ఉప్పొంగుతున్నది. వన ఒడిలో ఒదిగిన మేడారంలో ప్రతి చెట్టూ పుట్టా తల్లుల ఆత్మలను ఆలింగనం చేసుకుంటూ తన్మయత్వంలో మునిగితేలుతున్నది. అష్టదిక్కులూ ఏకమై అమ్మలకోసం తరలివస్తున్న భక్తులతో వన వీధులు పులకించిపోతున్నాయి. వాగులు, వంకలు, తోగులు, సెలయేళ్లు, పక్షులు, వనజీవులు, లతల అల్లికలతో పెనవేసుకున్న ప్రకృతి సౌందర్యాన్ని చూస్తూ ప్రతి మదీ పరవశించిపోతున్నది. నిన్నమొన్నటిదాకా ఓ కుగ్రామంలా ఉన్న మేడారం ఇప్పుడు మహానగరమై వెలిగిపోతుండగా జంపన్న వాగులో భక్తిపారవశ్యం పొంగిపొర్లుతున్నది. కన్నెపల్లి కల్పవల్లి సారలమ్మను భక్తిశ్రద్ధలతో ఆహ్వానించిన వనస్థలి, నేడు సమ్మక్క రాకకోసం కోటి కన్నులతో ఎదురుచూస్తున్నది.






# మేడారం జాతరపై ప్రధాని మోదీ తెలుగు ట్వీట్

**హైదరాబాద్:** మేడారం జాతర ప్రారంభమైన సందర్భంగా తెలంగాణ ప్రజలకు ప్రధాని నరేంద్రమోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ (ట్విటర్)లో బుధవారం ఆయన ఒక పోస్ట్ చేశారు. 'గిరిజనుల అతిపెద్ద పండుగలలో ఒకటి..మేడారం జాతర. భక్తి, సంప్రదాయం, సమాజ స్ఫూర్తిల గొప్ప కలయిక ఈ జాతర. సమ్మక్క-సారక్కలకు ప్రణమిల్లుదాం. వారు ప్రదర్శించిన గొప్ప ఐక్యతా స్ఫూర్తిని, పరాక్రమాన్ని గుర్తుచేసుకుందాం'అని ట్వీట్‌లో ప్రధాని పేర్కొన్నారు. తెలంగాణ కుంభమేళాగా పిలిచే మేడారం మహా జాతర బుధవారం(ఫిబ్రవరి 21) నుంచి ప్రారంభం కానుంది. సమ్మక్క, సారలమ్మలు వనం వీడి జనారణ్యంలోకి వచ్చి గద్దెలపై కొలువుదీరనున్నారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో మేడారంలో మహా జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. మొక్కులు, దర్శనం కోసం భారీగా తరలి వచ్చే వారితో మేడారం పరిసరాలు పూర్తి జనసంద్రంగా మారనున్నాయి. 24 వరకు ఈ జాతర జరగనుంది.



# మోదీ రాజ్యం కావాలా.. రజాకార్ల రాజ్యం రావాలా

- 17 ఎంపీ సీట్లు ఇస్తే.. అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు
- హామీలు నెరవేర్చకపోతే కాంగ్రెస్‌కూ బీఆర్ఎస్ గతే
- జాతీయ నాయకుడిగా కలలుగన్న ఫామ్‌హౌస్‌కే పరిమితం
- ఆదిలాబాద్ విజయ సంకల్ప యాత్రలో ఎంపీ బండి సంజయ్

**కైలాస్‌నగర్/నిర్మల్:** ఎంతో మంది కరసేవకుల బలిదానాల, త్యాగాల స్ఫూర్తిగా రామాలయా న్ని నిర్మించిన అవతార పురుష డు ప్రధాని నరేంద్ర మోదీ అని, అలాంటి మోదీ రాజ్యం కావాలా.. రాక్షసుల్లా వస్తున్న కాంగ్రె స్, బీఆర్ఎస్ రజాకార్ల పాలన కావాలా అనే విషయాన్ని ప్రజలు నిర్ణయించుకో వాలని కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన విజయసంకల్ప యాత్రలో భాగంగా బుధవారం రాత్రి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో బండి మాట్లాడారు. అయోధ్యలో బాబ్రీ మసీద్ ఉండాలనే వారిని బట్టలూడదీసి కొట్టాలని, రాముడి పుట్టుకను ప్రశ్నిస్తున్న పార్టీలను రాజకీయ సమాధి చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజ ల పక్షాన ఉద్యమించి తాము పోరాడితే కాంగ్రెస్ పార్టీ మోసపూరిత ఆరు గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చిందన్నారు. జాతీయ స్థాయి నాయకుడిగా దేశంలో చక్రం తిప్పుతానని భావించిన కేసీఆర్, తెలంగాణ ప్రజల తీర్పుతో బొక్కబోర్లాపడి ఫామ్‌హౌస్‌కు పరిమితం అయ్యారని ఎద్దేవా చేశారు. బీజేపీతో పొత్తు పెట్టుకునేందుకు కేసీఆర్ ఢిల్లీ వెళ్తున్నారనే ప్రచారం జరుగుతుందని, గల్లీలో నే ఓడిపోయిన ఆ పార్టీతో తమకు పొత్తు ఎలా ఉం టుందని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో హిందువులు సంఘటితమై 17 ఎంపీ సీట్లను గెలిపిస్తే కేంద్రం నుంచి అత్యధిక నిధులు తీసుకొచ్చి రాష్ట్రా న్ని అభివృద్ధి చేస్తామని బండి హామీ ఇచ్చారు.

**రాంజీగోండు స్ఫూర్తి కేంద్రానికి భూమిపూజ:** పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్‌కు గడువు సమీపిస్తున్నందున ఆలోపే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కూ పడుతుందని బండి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎల్లపల్లి మార్గంలో ఉన్న అమరుల స్థూపానికి ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపూరావు, బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి, ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్‌లతో కలిసి

- మిగతా 2వ పేజీలో

# వారం రోజుల్లో రూ.500కే సిలిండర్

- తెల్ల రేషన్‌కార్డువారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు
- వచ్చేనెల 15 నాటికి రైతు భరోసా డబ్బుల జమ
- మోదీ, కేసీఆర్‌లతో తెలంగాణకు తీరని అన్యాయం
- కోస్గి సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- రూ.4,369 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**కోస్గి, కొడంగల్:** ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు రూ.500కు గ్యాస్ సిలిండర్‌ను వారం రోజుల్లో అందించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెల్ల రేషన్‌కార్డు ఉన్న పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. వచ్చేనెల 15 నాటికి రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాల్లో డబ్బులు జమవుతాయన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ చేసే బాధ్యత తమదేనని పేర్కొన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా కోస్గిలో నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం సహా రూ.4,369 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రులతో కలసి సీఎం శంకుస్థాపన చేశారు. 3,083 మహిళా సంఘాలకు రూ.177 కోట్ల విలువైన చెక్కును అందజేశారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. "ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటివరకు రెండు పథకాలు అమలు చేశాం. ఆర్టీసీ బస్సుల్లో 18 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు. వారంతా పుణ్యక్షేత్రాలకు వెళ్తున్నారు. వేలమంది సమ్మక్క-సారక్కలను దర్శించుకుంటున్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.10 లక్షలకు పెంచాం.

### కేసీఆర్ సీఎం అయ్యాకే ఎక్కువ నీటి దోపిడీ

ఉమ్మడి రాష్ట్రంలో సమైక్య పాలనలో కన్నా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత మోదీ, కేసీఆర్‌ల పాలనలోనే తెలంగాణకు ఎక్కువ నష్టం జరిగింది. ఆనాడు జరిగిన నీటి దోపిడీ కన్నా కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక జరిగిందే ఎక్కువ. కమీషన్ల కోసమే ప్రాజెక్టులు చేపట్టారు. భీమా, నెట్టంపాడు, కోయిల్‌సాగర్, కల్వకుర్తి, ఎస్ఎల్‌బీ, దేవాదుల, ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులను డబ్బులు దండుకొని అసంపూర్తిగా వదిలేశారు. రూ.2 లక్షల కోట్లు ఖర్చు చేసినా పూర్తి కాలేదు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పేరుతో రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరాకూ నీరు పారలేదు. కరీంనగర్‌లో ఓడిపోతానన్న భయంతో పాలమూరుకు వలస వచ్చారు. ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతానికి ఆయన ఏం చేశారు? ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రోజుకు 12 టీఎంసీల నీరు తరలించుకుపోతున్నా చూస్తూండిపోయారు. పాలమూరులో ఎందుకు ప్రాజెక్టులు పూర్తి చేయలేదు? ఈ ప్రాంతాన్ని ఎడారి చేసి.. వలసలను నిరోధించని కేసీఆర్ ఈ ప్రాంత ప్రజలకు క్షమాపణ చెప్పాకే లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లడగాలి. కాంగ్రెస్ నాయకుడు చిన్నారెడ్డి ప్రారంభించిన తెలంగాణ ఉద్యమాన్ని ఆయన తనకు - మిగతా 2వ పేజీలో

# ఆ రెండింటి డీఎన్ఏ ఒక్కటే

- కావాలనే బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల దుష్ప్రచారం
- ఆరు గ్యారంటీలు ఆరు గారెలయ్యాయి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి




**నారాయణపేట:** బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల డీఎన్ఏ ఒక్కటేనని, అందుకు కుటుంబ రాజకీయాలే నిదర్శనమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నారాయణపేటలో విలేకరులతో మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కుమ్మక్కై బీజేపీపై దుష్ప్రచారం చేశాయన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ సోషల్ మీడియాలో అదే ప్రచారం సాగిస్తున్నాయని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తప్పుడు ప్రచారాలు చేసినా ప్రజలు బీజేపీవైపే ఉన్నారని, అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీకి ఓట్ల శాతం పెరగటంతో పాటు 8 స్థానాల్లో తమ



## 26న హాజరు కావాలంటూ కవితకు సీబీఐ నోటీసులు

**హైదరాబాద్:** ఢిల్లీ మద్యం కేసులో భారాస ఎమ్మెల్సీ కవితకు సీబీఐ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 26న తమ ఎదుట విచారణకు హాజరు కావాలంటూ ఢిల్లీ సీబీఐ విభాగం ఆమెకు జారీచేసిన నోటీసుల్లో పేర్కొంది. ఢిల్లీలో మద్యం అమ్మకాలకు సంబంధించి అక్కడి ప్రభుత్వం తీసుకొచ్చిన పాలసీలో - మిగతా 2వ పేజీలో

# మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా వంశీచంద్.. ప్రకటించిన సీఎం రేవంత్



**మహబూబ్‌నగర్:** పార్లమెంట్ లోకసభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీ తొలి లోక్‌సభ అభ్యర్థిని ప్రకటించింది. మహబూబ్‌నగర్ పార్లమెంట్ సెగ్మెంట్‌కు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా వంశీచంద్‌రెడ్డిని బుధవారం సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కోస్గి సభలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి తొలి ఎంపీ అభ్యర్థిగా ప్రకటించారు. కోస్గి సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 'కరీంనగర్ నుంచి పారిపోయి పాలమూరుకు వలస వచ్చిన కేసీఆర్‌ను గెలిపిస్తే ఇక్కడి ప్రజలను మోసగించారని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పిన తర్వాతే కేసీఆర్ జిల్లాలో ఓట్లు అడగాలన్నారు. సమైక్య రాష్ట్రంలో జరిగిన అన్యాయం కంటే కేసీఆర్ పాలనలో జరిగిన అన్యాయమే తెలంగాణకు ఎక్కువ. 27 వేల కోట్లు ఖర్చు చేసినా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా ఒక్క ఎకరానికి నీరు ఇవ్వని దద్దమ్మ కేసీఆర్. ...అభివృద్ధి ముసుగులో కేసీఆర్ అవినీతికి పాల్పడ్డారు. సిగ్గులేకుండా - 2వ పేజీలో

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం, ఫిబ్రవరి 22, 2024

# సింగరేణిలో 485 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

ఎలాంటి అవకతవకలు జరిగినా అధికారులను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కారుణ్య నియామకాల కింద ప్రస్తుతం పనిచేస్తూ విధులకు అనర్హత పొందిన వారికి కనీస వయో పరిమితిని 35 నుంచి 40 ఏళ్లకు పెంచాలని సింగరేణి సీఎండీ బలరాంను ఆదేశించారు. సింగరేణి ఆధ్వర్యంలో కొత్తగూడెంలో నిర్మించిన 10.5 మెగావాట్ల స్థాపిత ఉత్పత్తి సామర్థ్యం ఉన్న సౌరవిద్యుత్ ప్లాంటును ఈ నెల 26న ప్రారంభించనున్నట్లు భట్టి చెప్పారు. మిగిలిన సోలార్ ప్లాంట్ల నిర్మాణం కూడా త్వరగా పూర్తిచేస్తామన్నారు. హైదరాబాద్‌లో సింగరేణి తరఫున అతిథిగృహం నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేయనున్నారు. వేసవిలో విద్యుత్తు డిమాండ్ పెరుగుతుందని, అందుకు అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి పెంచాలని సూచించారు. సింగరేణి ఉద్యోగులకు రూ.కోటి ప్రమాదబీమా పథకాన్ని వర్తింపజేసేందుకు బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందుకు వచ్చిందని వివరించారు. ఉప ముఖ్యమంత్రి సమీక్ష అనంతరం సీఎండీ బలరాం సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు.

# శంషాబాద్‌లో సెమీ కండక్టర్ అసెంబ్లింగ్

**కొరియా కంపెనీతో ఏఎస్ఐపీ టెక్నాలజీస్ భాగస్వామ్యం**

**రూ.890 కోట్ల పెట్టుబడి.. శంకుస్థాపనతో శ్రీకారం**



**హైదరాబాద్:** దక్షిణ కొరియాకు చెందిన అపాక్ట్ లిమిటెడ్ భాగస్వామ్యంతో ఏఎస్ఐపీ టెక్నాలజీస్ (అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజ్ టెక్నాలజీస్) సంస్థ శంషాబాద్ సమీపంలోని ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ (ఈఎంసీ)లో సెమీ కండక్టర్ అసెంబ్లింగ్ అండ్ టెస్టింగ్ యూనిట్‌ను నెలకొల్పనుంది. సుమారు రూ. 890 కోట్ల పెట్టుబడితో స్థాపించే ఈ పరిశ్రమకు బుధవారం శ్రీకారం చుట్టారు. నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ వీకే సారస్వత్ బుధవారం దిల్లీ నుంచి దృశ్యమాధ్యమ పద్ధతిలో దీనికి శంకుస్థాపన చేశారు. హైదరాబాద్‌లోని టి-హబ్ నుంచి ఏఎస్ఐపీ టెక్నాలజీస్ సీఈవో వెంకట సింహాద్రి, అపాక్ట్ లిమిటెడ్ ప్రెసిడెంట్ సియాంగ్ డాంగ్ లీ, టీఎస్ఐఐసీ వైస్‌ఛైర్మన్- ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, ఇండియా సెమీ కండక్టర్ మిషన్ ప్రతినిధి సాగర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి శ్రీధర్‌బాబుతో సంస్థ ప్రతినిధుల భేటీ

శంకుస్థాపనకు ముందు అపాక్ట్, ఏఎస్ఐపీ కంపెనీల ప్రతినిధులు సచివాలయంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో భేటీ అయి.. ప్రతిపాదిత ప్రాజెక్టు వివరాలపై చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకొచ్చినందుకు వారికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. పరిశ్రమలకు గమ్యస్థానంగా తెలంగాణ నిలుస్తోందని, సంస్థ స్థాపనకు అవసరమైన మద్దతు ప్రభుత్వం ఇస్తుందని హామీ ఇచ్చారు. జపాన్‌కు చెందిన మారుబేని కార్పొరేషన్‌కు చెందిన ప్రతినిధుల బృందం కూడా శ్రీధర్‌బాబుతో భేటీ అయ్యింది. హైదరాబాద్‌లో ప్రపంచస్థాయి మౌలిక వసతులతో కూడిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన పరిశ్రమల పార్క్‌ను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సహకరించాలని ఆ బృందం కోరగా.. సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను జపాన్ బృందానికి వివరించారు.

# మోదీ రాజ్యం కావాలా.. రజాకార్ల రాజ్యం రావాలా

(మొదటి పేజీ తరువాయి)

ఆయన నివాళులర్పించారు. మహేశ్వర్‌రెడ్డితో కలిసి రాంజీగోండు స్ఫూర్తికేంద్రం ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఒక వర్గం ఓట్ల కోసం ఆదివాసీల చరిత్రను తెరమరుగు చేసే కుట్ర చేస్తారా? అని ప్రశ్నించారు. ఎక్కడైతే వెయ్యిఉరుల మర్రి ఉండేదో అక్కడే స్ఫూర్తి కేంద్రాన్ని ఏడాదిలోగా పూర్తిచేస్తామని చెప్పారు. ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామన్న కాంగ్రెస్ నేతల గడువులో 70 రోజులు ముగిశాయ న్నారు. ఎప్పుడైనా ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశ ముందని, ఆలోపే ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# 26న హాజరు కావాలంటూ కవితకు సీబీఐ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

అనేక అక్రమాలు జరిగాయని, అమ్మకందారులకు లబ్ధి చేకూర్చేలా దీన్ని రూపొందించారన్న అరోపణలపై తొలుత సీబీఐ కేసు నమోదు చేసింది. ఇందులో పెద్దఎత్తున డబ్బులు చేతులు మారినట్లు సీబీఐ పేర్కొంది. నిధుల మళ్లింపునకు సంబంధించి ఈడీ కూడా మరో కేసు నమోదు చేసి సమాంతరంగా దర్యాప్తు జరుపుతోంది. గత ఏడాది ఫిబ్రవరి 26న అప్పటి దిల్లీ ఉప ముఖ్యమంత్రి సిసోదియాను అరెస్టు చేశారు. మద్యం అమ్మకాల్లో కీలకంగా మారిన సౌత్ కార్టల్ తరఫున కవిత కీలకంగా వ్యవహరించారని, మద్యం వ్యాపారులతో కలిసి పలుమార్లు సమావేశాలు నిర్వహించారని, ఇదే పనిమీద పలుమార్లు దిల్లీ కూడా వచ్చారని సీబీఐ, ఈడీలు పేర్కొన్నాయి. ఈ కేసులో ఆమె ఛార్టర్డ్ ఎకౌంటెంట్ బుచ్చిబాబు, ఆమె తరఫున ప్రతినిధులుగా వ్యవహరించినట్లు కేసులో పేర్కొన్న మద్యం వ్యాపారి, వైకాపా నాయకుడు, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి కుమారుడు మాగుంట రాఘవరెడ్డి, అరుణ్‌రామచంద్ర పిళ్లై, శరత్‌చంద్రారెడ్డి, అభిషేక్ బోయినపల్లిలను కూడా ఈడీ అరెస్టు చేసింది. వీరిలో మాగుంట రాఘవరెడ్డి, శరత్‌చంద్రారెడ్డిలు అప్రూవర్‌లుగా మారగా వారిద్దరికీ బెయిల్ లభించింది. తన భార్యకు ఆరోగ్యం బాగాలేదని రామచంద్ర పిళ్లై అభ్యర్థన మేరకు న్యాయస్థానం అతనికి మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. మిగతావారు ఇంకా జైల్లోనే ఉన్నారు. దర్యాప్తులో భాగంగా సీబీఐ అధికారులు హైదరాబాద్ వచ్చి కవితను ఆమె ఇంట్లో ప్రశ్నించారు. ఈడీ అధికారులు మాత్రం రెండుసార్లు దిల్లీ పిలిపించి విచారించారు. అయితే మహిళను ఇంట్లోనే విచారించాలని చట్టంలో వెసులుబాటు ఉందని ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఈ నెల 28కి కేసును వాయిదా వేసింది. ఈలోపే సీబీఐ కవితకు నోటీసులు జారీ చేయడం, విచారణకు హాజరు కావాలని పేర్కొనడం కలకలం రేపుతోంది. దీనిపై ఆమె న్యాయ నిపుణులను సంప్రదిస్తున్నట్లు తెలుస్తోంది.

# రీజనల్ రింగురోడ్డుపై మంత్రి కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్:** రీజనల్ రింగురోడ్డు( ఆర్‌ఆర్‌ఆర్)పై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే రీజినల్ రింగురోడ్డు పనులు నిలిచిపోయాయన్నారు. రూ. 300 కోట్ల డ్యూటీ ఛార్జెస్ కట్టనందువల్లే పనులు ఆగిపోయాయని తెలిపారు. అవినీతిపరుడైన సోమేష్ కుమార్ వల్లే ఇలా జరిగిందని కోమటిరెడ్డి మండిపడ్డారు.

# వారం రోజుల్లో రూ.500కే సిలిండర్





(మొదటి పేజీ తరువాయి)

అనుకూలంగా మార్చుకున్నారు. ప్రజలు ఎన్నికల్లో ఓడించి ఇంట్లో కూర్చోబెట్టినా.. అల్లుడు నల్గొండ నుంచి, కుమారుడు పాలమూరు నుంచి పాదయాత్ర చేయడానికి సిద్ధమయ్యారు.

### ఆడబిడ్డలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం

ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం. మహిళా సంఘాలకు పాఠశాలలు, గురుకులాలు, వసతిగృహాల విద్యార్థులకు సంబంధించిన ఏకరూప దుస్తులు కుట్టే అవకాశం కల్పిస్తాం. కుట్టుమిషన్లు అందిస్తాం. ఐకేపీ ద్వారా రుణాలు అందించి సంఘాలను బలోపేతం చేస్తాం. త్వరలోనే పంటలు కొనుగోలు చేస్తాం.

### మళ్లీ రూ.5వేల కోట్లు తీసుకొస్తా..

మంత్రులను ఒప్పించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాను. కొడంగల్‌కు ఎవరూ ఊహించని విధంగా సుమారు రూ.5 వేల కోట్లు తెచ్చాను. వీటితో నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం, మెడికల్, ఇంజినీరింగ్, ప్రభుత్వ జూనియర్, మహిళా డిగ్రీ కళాశాల, గురుకుల పాఠశాలలకు శిలాఫలకాలు వేశాం. మళ్లీ వచ్చేటప్పుడు మరో రూ.5 వేల కోట్లు తీసుకొస్తాను. 2014లోనే నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల కోసం 69 జీవో తెచ్చాను. 7.10 టీఎంసీలతో లక్ష ఎకరాలకు సాగునీరు అందేలా మంజూరు చేయించాను. అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డిని ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి అడిగి పునాది వేశారు. ఈ పథకాన్ని పదేళ్లు పక్కనపెట్టారు. భాజపా, భారాసలు చీకటి ఒప్పందం కుదుర్చుకొని ఈ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేశాయి. ప్రధాని మోదీ మహబూబ్‌నగర్ పర్యటనలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా కల్పిస్తానని హామీ ఇచ్చినా, నేటికీ అమలు కాలేదు. కేంద్రంలో భాజపా అధికారంలో ఉన్నా.. కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి అయిదేళ్లు పనిచేసినా, నలుగురు ఎంపీలున్నా తెలంగాణకు ఎలాంటి నిధులు మంజూరు చేయించుకోలేదు. కృష్ణా-వికారాబాద్ రైల్వే లైను, జాతీయ రహదారులు, మూసీ ప్రక్షాళనను పట్టించుకోలేదు. లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో 14 స్థానాల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధికి అవకాశం ఉంటుంది" అని రేవంత్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానానికి అభ్యర్థిగా వంశీచంద్‌రెడ్డిని ప్రకటించారు. ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### కొడంగల్ ఎత్తిపోతల ఆయకట్టు పెంపు

నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల ద్వారా లక్ష నుంచి 1.30 లక్షల ఎకరాలకు ఆయకట్టు పెంచామన్నారు. రాజీవ్ భీమా పథకం ద్వారా ఏడు టీఎంసీల మిగులు జలాలతో సాగు, తాగునీరు అందిస్తామన్నారు. ఆర్ అండ్ బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కేవలం గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేట మాత్రమే అభివృద్ధి చెందాయని.. మహబూబ్‌నగర్, నల్గొండ వంటి వెనుకబడిన జిల్లాలను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. హైదరాబాద్‌లో రింగు రోడ్డు ఏర్పాటు చేసి దేశానికి తలమానికంగా నిలుపుతామన్నారు. ఆబ్కారీశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ పాలమూరు జిల్లాను రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సస్యశ్యామలం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్, మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, పర్నికారెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, వంశీకృష్ణ, శంకర్, మందుల శామ్యూల్, కూచికుళ్ల రాజేశ్‌రెడ్డి, కాంగ్రెస్ కొడంగల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తిరుపతిరెడ్డి, దిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, నాయకులు సునీతా మహేందర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌లోకి తాండూరు మున్సిపల్ ఛైర్‌పర్సన్

**తాండూరు:** వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాటికొండ స్వప్న బుధవారం భారాసకు రాజీనామా చేసి కోస్గిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ స్వప్న, తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఆమె మెడలో కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కౌన్సిలర్ రామకృష్ణ కూడా భారాసకు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు.

# మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా వంశీచంద్.. ప్రకటించిన సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

యాత్రలు చేస్తేమని బీఆర్ఎస్ నేతలు చెపుతున్నారు. బీజేపీ,బీఆర్ఎస్ చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ప్రధాని మోదీ జాతీయహోదా ఇస్తామని ఎందుకు ఇవ్వలేదో జిల్లా బీజేపీ నేతలు డీకే అరుణ,జితేందర్ రెడ్డి సమాధానం చెప్పాలి. ఈ జిల్లాలో ఓటు అడిగే హక్కు బీజేపీకి లేదు. ...వచ్చే లోక్ సభ ఎన్నికల్లో కొడంగల్‌లో 50 వేల మెజార్టీ ఇస్తే మరింత అభివృద్ధి చేస్తా. తెలంగాణలో 14 లోక్ సభ సీట్లు గెలిస్తేనే మన యుద్ధం ముగిసినట్టు. కార్యకర్తలు ఆ దిశగా పనిచేయాలి. రాబోయే వారం రోజుల్లో 5 వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్, 2 వందల యూనిట్లకు ఉచిత విద్యుత్ ఇస్తాం. వచ్చే నెల 15 వ తేదీలోపు రైతులందరికి రైతుబంధ్ అందిస్తాం. రైతులను రుణవిముక్తి చేసేందుకు త్వరలో 2 లక్షల రుణమాఫీ చేస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

### చల్లా వంశీచంద్ రెడ్డి

2014లో బీఆర్ఎస్ పార్టీ హవాని తట్టుకుని మరీ కల్వకుర్తి నుంచి చల్లా వంశీచంద్‌రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచారు. 2019 మహబూబ్ నగర్ ఎంపీగా కూడా పోటీ చేసి వంశీచంద్ రెడ్డి ఓటమిపాలయ్యారు. తాజాగా రేవంత్‌రెడ్డి ప్రకటనతో వంశీచంద్‌రెడ్డి మరోసారి మహబూబ్‌నగర్ నుంచి లోక్‌సభ ఎన్నికల బరిలో నిలవనున్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ జ్యోతికి 14 రోజుల రిమాండ్

**హైదరాబాద్:** గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగం ఇన్‌చార్జి సూపరింటెండెంట్ ఇంజనీర్(ఎస్‌ఈ) కె.జగజ్యోతి ని ఏసీబీ అధికారులు ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. విచారణ చేపట్టిన ఏసీబీ కోర్టు.. జ్యోతికి 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. మార్చ్ 6 వరకు జ్యోతికి రిమాండ్ విధిస్తున్నట్లు ఏసీబీ కోర్టు పేర్కొంది. జ్యోతిని చంచల్‌గూడా మహిళా జైలుకు తరలించాలని ఏసీబీ కోర్టు ఆదేశించింది. మరోవైపు రిమాండ్ ఆపాలని జ్యోతి తరపు న్యాయవాది ఏసీబీ కోర్టును కోరారు. జ్యోతిని అరెస్ట్ చేసి 24 గంటలు గడిచిపోయిందని జజ్యోతి తరపు నన్యాయవాది కోర్టుకు తెలిపారు. కోర్టు అనుమతి తీసుకున్నారని ఏసీబీ న్యాయమూర్తి తెలిపారు.

# ఆ రెండింటి డీఎన్ఏ ఒక్కటే

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థులు విజయం సాధించారని అన్నారు. ఈ పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం లేకపోతే.. కేసీఆర్ ప్రభుత్వ అవినీతిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిం చారు. తెలంగాణ ప్రజలు తప్పుచేశారంటూ కేసీఆర్ కుటుంబం ఇంకా అహంకారపు మాటలు మాట్లాడుతోందని విమర్శించారు. మజ్లిస్ సహకారంతో హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గెలుపొందగా.. గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు గెలిచారని కిషన్‌రెడ్డి అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రధాని మోదీ నేతృత్వంలో అయోధ్య రామమందిర నిర్మాణం చేపడితే, మజ్లిస్ పార్టీ వ్యతిరేకించిందన్నారు. రామమందిరం ప్రారంకోత్సవానికి కాంగ్రెస్ పార్టీకి ఆహ్వానం పంపించినా రాలేదన్నారు. రానున్న ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు.

**మరోసారి మోదీనే ప్రధాని..:** ఒక్క రూపాయి అవినీతి లేకుండా ధర్మబద్ధంగా పరిపాలన అందిస్తున్న నరేంద్ర మోదీ మరోసారి ప్రధాని కావాలని ప్రజలు కోరుకుంటున్నారని కిషన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరో తెలియదని ఎద్దేవా చేశారు. ఆ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో 40 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై అప్పుడే వ్యతిరేకత మొదలైందన్నారు. ఆరు గ్యారంటీలు ఆరు గారెలుగా మారిపోయాయన్నారు. కాగా, బీఆర్ఎస్ పార్టీకి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఏ రకమైన ఎజెండా లేదని.. ఆ పార్టీ ఒక్క సీటు గెలిచినా ప్రజలకు మేలు జరగదని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# 4 ఏళ్లనుకుంటే 20 ఏళ్లయ్యింది..!

**ఇంకా కొలిక్కిరాని ఎస్ఎల్‌బీసీ**

**పని పూర్తికి మరో రూ.2,200 కోట్లు అవసరం**

**దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం**



**హైదరాబాద్:** రెండు దశాబ్దాలుగా నిర్మాణంలోనే ఉన్న శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) పనిపై ప్రభుత్వం దృష్టి సారించింది. దెబ్బతిన్న టన్నెల్ బోరింగ్ మిషన్ (టీబీఎం), నీటిని తీసుకునే వైపు భారీగా సీపేజీ లాంటి సమస్యలతో ఏడాదిగా పనులు ఆగిపోయాయి. ఇంకా రూ.2,000 కోట్లకు పైగా నిధులు వెచ్చించాల్సి ఉంది. ఎస్ఎల్‌బీసీని పూర్తి చేయడానికి ప్రాధాన్యం ఇస్తామంటున్న ప్రస్తుత ప్రభుత్వం గురువారం దీనిపై సమీక్షించనుంది. నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మరో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అధికారులు, గుత్తేదారు సంస్థ ప్రతినిధులు ఇందులో పాల్గొంటారు.

### ఎన్నో ఏళ్లనాటి ప్రతిపాదన

శ్రీశైలం ప్రాజెక్టు నుంచి సొరంగ మార్గం ద్వారా నీటిని మళ్లించి మూడు లక్షల ఎకరాలకు అందించేందుకు ఎడమగట్టు కాలువ పనిని ఉమ్మడి రాష్ట్రంలోని అప్పటి ప్రభుత్వం జలయజ్ఞం పథకం కింద చేపట్టింది. అంతకుముందు చాలా ఏళ్ల నుంచే ఈ ప్రతిపాదన ఉన్నా.. అభయారణ్యం కావడంతో సొరంగ మార్గం తవ్వడానికి అనుమతి లభించలేదు. దీంతో ఆనాటి ప్రభుత్వాలు నాగార్జునసాగర్ నుంచి నీటిని మళ్లించేలా ఎలిమినేటి మాధవరెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును నిర్మించాయి. కానీ ఎత్తిపోతల ద్వారా కాకుండా గ్రావిటీతో శ్రీశైలం నుంచి నీటిని మళ్లించేందుకు సొరంగం తవ్వేలా ఎస్ఎల్‌బీసీ పనిని 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టింది. రూ.1,925 కోట్లకు జయప్రకాశ్ అసోసియేట్స్ సంస్థ ఈ కాంట్రాక్టు పొందింది. నాలుగేళ్లలో పూర్తి చేయాలనుకుంటే.. దాదాపు 20 ఏళ్లవుతున్నా ఇంకా కొలిక్కి రాలేదు. శ్రీశైలం నుంచి నీటిని తీసుకునే వైపు (ఇన్‌లెట్) నుంచి 13.9 కి.మీ. మేర సొరంగం తవ్వకం పూర్తి కాగా.. నీళ్లు బయటకు వచ్చే వైపు (ఔట్‌లెట్) నుంచి 20.4 కి.మీ. దూరం తవ్వారు. మధ్యలో ఇంకా 9.6 కి.మీ. తవ్వాల్సి ఉంది. నిర్మాణ వ్యయం తాజాగా రూ.4,600 కోట్లకు పెరిగింది. ఇప్పటివరకు రూ.2,700 కోట్లు ఖర్చు చేయగా, సొరంగమార్గంతోపాటు అనుబంధ పనుల పూర్తికి ఇంకా రూ.2,200 కోట్లు అవసరమని సంబంధిత వర్గాలు తెలిపాయి. గుత్తేదారుకు రూ.50 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉండగా, విద్యుత్తు బిల్లు రూ.59 కోట్లు చెల్లించాల్సి ఉంది.

### సాంకేతిక సమస్యలే శాపాలు

ఔట్‌లెట్‌వైపు నాలుగేళ్ల కిందట బోరింగ్ మిషన్ దెబ్బతినడంతో దాన్ని మార్చడానికి మూడేళ్లకు పైగా పట్టింది. కొత్తది అమర్చి ఒకటిన్నర కి.మీ. మేర సొరంగం తొలిచిన తర్వాత మళ్లీ చెడిపోయింది. దాని కోసం మళ్లీ ఆర్డర్ ఇచ్చినా.. ఇప్పటివరకు రాలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. శ్రీశైలం నుంచి నీటిని తీసుకునే వైపు 2019 నుంచి భారీగా నీటి ఊట (సీపేజీ) వస్తోంది. దీంతోపాటు మట్టి, రాళ్లు పడుతుండటంతో పని ముందుకు సాగడం లేదు. నీటిని తోడి, మట్టిని తొలగించి మళ్లీ పని ప్రారంభించినా సమస్యలు వెంటాడుతున్నాయి. మధ్యలో కరెంటు బిల్లులు చెల్లించకపోవడంతో విద్యుత్తు సరఫరా ఆగిపోయింది. దీంతో గత ప్రభుత్వం నిరంతరం విద్యుత్తు సరఫరా చేస్తూ.. దాని బిల్లును కాంట్రాక్టర్‌కు చెల్లించే మొత్తం నుంచి ముందుగానే రికవరీ చేసి విద్యుత్తు సంస్థకు చెల్లించేలా నిర్ణయం తీసుకుంది. భారీ సీపేజీ కారణంగా టన్నెల్ బోరింగ్ మిషన్ మూడేళ్లుగా నీళ్లలోనే ఉండిపోయింది. నీటిని తొలగించాక.. మిషన్ పరికరాలన్నీ వేరు చేసి ఆరబెట్టి మళ్లీ పని చేయించడానికి ఆరు నెలలుగా ప్రయత్నిస్తున్నారు. మరోవైపు నీటి ఒత్తిడిని తగ్గించడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు.

# మేడిపల్లి ప్రింట్ మీడియా క్లబ్ డైరీ ఆవిష్కరణ

### ముఖ్యఅతిథిగా పిర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి..!

### పాల్గొన్న – ప్రజా ప్రతినిధులు, నాయకులు..!



వాయిస్ టుడే న్యూస్, ఫిబ్రవరి 21 మేడిపల్లి : జర్నలిజం అంటే సత్యం కోసం అన్వేషణ, విచారణ, నైతిక ప్రమాణాల పట్ల అచంచలమైన నిబద్ధత మరియు అన్నింటికంటే ముఖ్యంగా సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండటం అని మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ 2024 డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...జర్నలిజం సమాజం యొక్క ఆధునికీకరణ మరియు అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. నేడు జర్నలిజం అనేక సవాళ్ళను ఎదుర్కొంటున్నదని అన్నారు. నైతిక ప్రమాణాలు మరియు వృత్తి నైపుణ్యం యొక్క క్షీణత వల్ల కొంతమంది జర్నలిస్టులు అనుసరించే పని శైలి మరియు సంస్కృతి దీనికి పూర్తిగా విరుద్ధంగా ఉండటంతో విశ్వసనీయతకు ముప్పుగా మారిందన్నారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి మరియు ప్రజలకు మధ్య అంతరాన్ని తగ్గించే వారధి అయితే ప్రధాన సమస్యలను హైలైట్ చేయడానికి బదులుగా పనికిరాని అంశాలను ప్రజలపై బలవంతంగా రుద్దుతన్నారని పేర్కొన్నారు. జర్నలిస్టులు నిష్పక్షపాతంగా మరియు నిష్పాక్షికంగా పని చేయాలని అయితే వారిలో కొందరు స్పష్టంగా రాజకీయ పార్టీలు లేదా వ్యక్తుల ప్రతినిధులు మరియు వారి ఎజెండాను ప్రచారం చేయడం సరికాదని తెలిపారు.ప్రెస్ క్లబ్‌లు మరియు సీనియర్ జర్నలిస్టుల నిశ్శబ్దం కూడా పరిస్థితిని మరింత దిగజార్చుతోందన్నారు. మంచి, గుణాత్మకమైన మరియు నైతికతతో కూడిన జర్నలిజం యొక్క ఎజెండాను తిరిగి శక్తివంతం చేయవచ్చని అన్నారు. ద్వేషపూరిత ప్రసంగాలు మరియు ధృవీకరించని కంటెంట్‌ను వ్యాప్తి చేయడానికి అవకాశం ఇవ్వకుండా చూసుకోవాలన్నారు. తప్పుడు కథనాలను ప్రదర్శించే వారిని ఆమోదించకుండా ఉండటానికి సాధారణ ప్రజలు అలాంటి వ్యక్తులకు అనవసరమైన ప్రాధాన్యత ఇవ్వకుండా ఉండాలి. జర్నలిజం నిస్సందేహంగా చాలా గొప్పది మెరుగైన మరియు నైతిక విలువలతో కూడిన జర్నలిజం కోసం ఈ రంగంలోని సమస్యలను తొలగించడం ఈ సమయంలో ఎంతైనా అవసరముందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిర్జాదిగూడ, మరియు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.




## రాష్ట్రంలో కేంద్రంలో బిజెపి జెండా ఎగరడం ఖాయం

కంటోన్మెంట్, ఫిబ్రవరి 21 (వాయిస్ టుడే ప్రతినిధి) ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ లో మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి పార్టీ కార్యాలయంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు పన్నాల హరీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్, హాజరయ్యారు ఈ సందర్భంగా వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ.. ఈనెల 24న మల్కాజిగిరి పార్లమెంటులో విజయసంకల్పయాత్ర కొనసాగుతుందని తెలియజేశారు రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలోని 17 పార్లమెంటు స్థానాలకు 17 గెలవాలనే దిశగా బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పనిచేస్తున్నామని తెలియజేశారు గత ప్రభుత్వం చేసిన అక్రమాలను అవినీతిని ప్రజలకు తెలియజేస్తూ బిజెపి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఈ యాత్ర ముందుకు సాగుతుందన్నారు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఒంటరిగానే పోటీ చేస్తుందని ఎవరితో పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు రానున్న ఎన్నికల్లో బిజెపి గెలవడం ఖాయం నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అవడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు.. మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పొన్నాల హరీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో మల్కాజిగిరి కి పార్లమెంటు ఎంపీగా ఉండి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏమి అభివృద్ధి చేయలేదని ఎద్దేవా చేశారు మల్కాజ్గిరి పార్లమెంటులో ఏడు అసెంబ్లీ స్థానాలు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉండి ఎన్నో భూకబ్జాలకు అక్రమాలకు పాలు పడితే నిమ్మకు నీరెత్తినట్టు రేవంత్ రెడ్డి వ్యవహరించారు అన్నారు బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండు ఒకటేనని తెలిపారు, ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అవ్వడం ఖాయమని తెలియజేశారు ఈ సందర్భంగా అసెంబ్లీ వారిగా వివరాలను వెల్లడించారు ఈ బస్సు యాత్రలో బిజెపి నాయకులు నరేంద్ర మోడీ గారి అభిమానులు భారీ ఎత్తున పాల్గొంటారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర ఐటి కోఆర్డినేటర్ విజిత్ వర్మ, మల్కాజ్గిరి జిల్లా కన్వీనర్ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పప్పు పటేల్, ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ ప్రెసిడెంట్ సంతోష్ గౌడ్ తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం ప్రజలందరికీ మంచిది

### కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: సంగారెడ్డి జిల్లా రాయికోడు మండలం హుస్నాబాద్ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ గంగా మాత మైసమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవానికి ఆయన హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు, నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు గణపతి పూజ, చండీ హోమం వంటి కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయన్ని ఘనంగా సత్కరించారు. కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ ఊరురా మైసమ్మ తల్లి నిర్వహిస్తుంటారని అయితే ఇక్కడ ప్రత్యేకంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం భక్తులకు వైభవ వేదంగా కన్నుల పండగగా ఉందని ఆయన తెలిపారు భక్తులందరూ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరినట్లు ఆయన చెప్పారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి సేవలు అందించే విధంగా ముందుకు సాగుతానని ఆయన చెప్పారు, ఈ కార్యక్రమంలో తామ్మలి రాజు,గోపాల్,హనుమంత్, శ్రీనివాస్, సంగమేష్, నాగరాజు, విఠల్, లింగమయ్య, నర్సింలు, భక్కప్ప,రాములు,నగేష్, ఉత్సవ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత దాసరి కొండప్పకు భీష్మ ఇన్ ఫ్రా సంస్థ చేయూత

### జానపద కళలను కాపాడేందుకు కృషి: రాజ్ కుమార్ రెడ్డి



ఎల్బీనగర్, వాయిస్ టుడే: అంతరించిపోతున్న జానపద కళలను వెలికి తీసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని భీష్మ ఇన్ ఫ్రా డెవలపర్స్ అధినేత కె.రాజ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలానికి చెందిన బుర్రవీణ కళాకారుడు దాసరి కొండప్పను కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేసింది. విషయాన్ని తెలుసుకున్న భీష్మ ఇన్ ఫ్రా డెవలపర్స్ అధినేత రాజ్ కుమార్ రెడ్డి దాసరి కొండప్పను శాలువ, పుష్పగుచ్ఛాలతో సత్కరించి లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామంలో నివసిస్తున్న దాసరి కొండప్పను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేయడం అభినందనీయమని అన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని, భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అనంతరం దాసరి కొండప్పను గ్రామస్థులు, పూర్వ విద్యార్థులు శాలువలతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు రాజ్ కుమార్ రెడ్డిని గ్రామస్థులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గవినుల్ల శ్రీనివాస్, భీమయ్య గౌడ్, శరన్ నాయక్, ఖాజా, బాలాజీ, నరసింహ, తిప్పన్న సుదర్శన్ రెడ్డి మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ హనుమంతు శివరాజ్, కవి, గాయకులు మహ్మద్ అజీజ్ పాష, సిబ్బంది శివాజీ, మహేష్, శివ, సూర్య తదితరులు పాల్గొన్నారు.




# పేదల సాధికారతలో డిజిటల్ ఇండియా పాత్రపై కార్యశాల

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: గ్రామీణ ప్రాంతాలలోని పాలనపెడిజిటల్ ఇండియా ప్రభావం, తెలంగాణలో అన్వేషణాత్మక అధ్యయనం అనే అంశంపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్ లో ఒకరోజు కార్యశాలను నిర్వహించినట్టు ప్రాజెక్టు డైరెక్టర్, గీతం అధ్యాపకుడు డాక్టర్ గుర్రం అశోక్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ రీసెర్చ్ (ఐసీఎస్ఎస్ఆర్) సౌజన్యంతో దీనిని నిర్వహించినట్టు తెలిపారు.

పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలోని నిర్వహించిన ఈ కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎసోచ్ఎస్) డీన్ ప్రొఫెసర్ కామయ్య ముఖ్య అతిథిగా పాల్గొని, అట్టడుగు స్థాయిలో డిజిటల్ ఇండియా విధాన పరిశోధన అవశ్యకతను నొక్కిచెప్పారన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జీఎహెచ్ఎస్ డైరెక్టర్ సన్నీ జోస్ నర్మాప్కు హాజరైన అతిథులను స్వాగతించినట్టు తెలిపారు.

అట్టడుగు వర్గాలను సాధికారపరచడంలో డిజిటల్ ఇండియా యొక్క సామర్థ్యాన్ని మౌలానా అబుల్ కలాం ఉర్దూ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ నిషినికాంత్ కోల్గే ప్రముఖంగా ప్రస్తావించడంతో పాటు ఇటువంటి కార్యక్రమాలకు మహాత్మా గాంధీ మద్దతు గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారన్నారు. గ్రామీణ తెలంగాణాలో లింగ భేదం, డిజిటల్ టెక్నాలజీలపై హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ షీలా సూర్యనారాయణన్ లోతైన అవగాహన కల్పించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రాజెక్టు డైరెక్టర్ హోదాలో తాను పరిశోధనా ఫలితాలను, అధ్యయనం సిఫారసులను సమర్పించగా, వాటిపై చర్చకు బిట్స్ హైదరాబాద్ ప్రొఫెసర్ భీమేశ్వర్రెడ్డి, డాక్టర్ కృష్ణారెడ్డి చిట్టేడి రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరించినట్టు తెలియజేశారు. దీనికి అదనంగా నలుగురు ప్రతివాదులు, క్షేత్రస్థాయి పరిశీలకులు ఈ కార్యశాలలో పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నట్టు వెల్లడించారు. గీతం ఆధ్యాపకులు, విద్యార్థులు పలువురు ఈ కార్యశాలలో చురుకుగా పాల్గొని విజయవంతం చేసినట్టు తెలిపారు.



## డ్రైనేజ్ పైప్ లైన్ పనులను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– ఉప్పల్ నియోజకవర్గం లోని మల్లాపూర్ డివిజన్ పిట్టల బస్తి లో బుధవారంరోజు ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి,స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి డ్రైనేజ్ పైప్ లైన్ పనులను ప్రారంబించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ,సంబందిత జిహెచ్ఎంసీ అధికారులు,కాలనీ వాసులు తదితరులు పాల్గోన్నారు.



## రామంతాపూర్‌లో డాక్టర్ బి.ర్.అంబెడ్కర్ కమ్యూనిటీ హాల్ అదనపు అంతస్తుకు రూ.36 లక్షలు మంజూరు

### ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి

### మాట నిలుపుకున్న నేత ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి నిలుపుకున్నారు.పాత రామంతాపూర్ లో కమ్యూనిటీ హాల్ 2వ అంతస్తు నిర్మాణానికి నిధులను మంజూరు చేయించారు.కమ్యూనిటీ హాల్ అంతస్తు నిర్మాణానికి మంజూరు అయిన రూ. 36 లక్షలకు సంబంధించిన అలాట్ మెంట్ కాపీలను పరమేశ్వర్ రెడ్డి కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ వాసులకు అంది చేశారు.రాష్ట్ర అభివృద్ధితోపాటు ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇదే తరహాలో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు కృషి చేస్తున్నట్టుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో సుర్వి మురళి గౌడ్ ,వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,సందీప్ , అంబెడ్కర్ సంఘము అధ్యక్షులు ముత్యాల జంగయ్య , వైస్ ప్రెసిడెంట్ ఆరూరి ఆనంద్ , గుండె బిక్షపతి ,ముత్యాల ప్రకాష్ , ముత్యాల కుమార్, ప్రధాన కార్యదర్శి చీమకండ్ల జంగయ్య , ట్రెజరరీ ముత్యాల బాబు రావు కమిటీ సలహాదారులు ఆరూరి ఈశ్వర్ ముత్యాల అంజయ్య,కమిటీ సభ్యులు ముత్యాల హరి దర్శన్,తాళ్లపాక కుమార్ ఊదరి శ్రీరామ్,యూత్ కమిటీ సభ్యులు ముత్యాల నరేష్,ముత్యాల ఐలేశ్వర్ ,ముత్యాల శ్రావణ్ కుమార్,ముత్యాల సాయినాథ్ పాల్గొన్నారు.




## బ్లూ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో వీధి కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు...!

### పిర్జాదిగూడ మేయర్ – జక్కా వెంకట్ రెడ్డి!

వాయిస్ టుడే న్యూస్, ఫిబ్రవరి 21మేడిపల్లి : జంతు జనన నియంత్రణ, వీధి కుక్కల కోసం యాంటీ రేబిస్ టీకాలు ఇచ్చే బ్లూక్రాస్ సంస్థతో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఎంఓయూ చేసుకున్నట్లు మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమీషనర్ త్రిళేశ్వర్ రావు తెలిపారు.బ్లూ క్రాస్ సంస్థ ప్రతినిధి కుమారికి ఎంఓయూ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ....వీధి కుక్కల బెడదకు శాశ్వత విముక్తి కల్పించేందుకు మరింత విస్తృతమైన ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రజల భాగస్వామ్యంతో గతంలో ఏబీసీ (ఎనిమల్ బర్త్ కంట్రోల్) నందు 50% వీధి కుక్కలకు ఆపరేషన్లు జరిగాయని మిగిలిన వాటికి కూడా పూర్తి చేయాలని, అలాగే ఆపరేషన్లు చేసిన కుక్కలకు ఖచ్చితంగా రేడియం ట్యాగ్ వేయాలని సూచించారు. ఇతర ప్రాంతాలు, మున్సిపాలిటీల నుంచి అక్రమంగా డంప్ అవుతున్న కుక్కలపై నిఘా పెంచాలని, అధికారులు ఒక నిర్దిష్ట ప్రాంతాన్ని ఎంపిక చేసుకొని ఆ ప్రాంతంలోని మొత్తం కుక్కలకు ఆపరేషన్లు చేసిన తరువాత మరో ప్రాంతంలోని కుక్కలకు ఆపరేషన్లు చేయాలని మేయర్ సూచించారు. కుక్క కాటుకు గురైన వెంటనే చికిత్స అందించేలా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని యూ.పీహెచ్ సీ. మరియు బస్తీ దవాఖానలలో యాంటీ రేబీస్ టీకాలు కూడా అందుబాటులో ఉన్నాయని మేయర్ తెలిపారు. బ్లూ క్రాస్ ప్రతినిది కుమారి మాట్లాడుతూ.... యాంటీ రేబీస్ టీకాలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల ద్వారా కుక్కల సంఖ్యను తగ్గించడమే సంస్థ ఉద్దేశమన్నారు. మొదటి రోజు 16వ డివిజన్ లోని గణేష్ నగర్ నందు కుక్కలను పట్టే కార్యక్రమాన్ని చేపట్టామని త్వరలో నగరం మొత్తం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి సతీష్ గౌడ్,మేనేజర్ జ్యోతి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మురళి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి అగ్రగామిగా తీర్చిదిద్దుతాం

## ఆదిత్యనగర్‌లో పర్యటనలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి : ఫిబ్రవరి 21(వాయిస్ టుడే) మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీలో రూ. 43 లక్షల రూపాయల అంచనావ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను బుదవారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోకజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని ఆయన తెలిపారు. అదేవిధంగా మాదాపూర్ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ ఆదిత్య నగర్ కాలనీల లో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించుకోవడం చాల సంతోషకరమైన విషయమని, ఆదిత్య నగర్ కాలనీ దశ దిశ ను మార్చామని, ఆదిత్య నగర్ కాలనీను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశామని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను పూర్తి చేస్తామని, కాలనీలో జరుగుతున్న రోడ్డు పనుల నాణ్యత ప్రమాణాలను పరిశీలించడం జరిగినదని ఆయన అన్నారు. అదేవిధంగా మాదాపూర్ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయశక్తుల కృషి చేస్తానని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఎఇ ప్రశాంత్, జలమండలి డిజిఎంశరత్ రెడ్డి, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాంబశివరావు, బాబు మియా, ఖాసీం, లియాకత్, సలీం, బాబు మియా,మియాన్ పటేల్, బృందరావు, రాములు, కాజా, షోయబ్, నర్సింహ, బుజ్జి,నర్సింహ, బుజ్జమ్మ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ మణి మాణిక్యేశ్వరి చండికాలయము మాత నూతన ఆలయ ప్రతిష్టకు భక్తులకు విజ్ఞప్తి

హైదరాబాద్ : ఫిబ్రవరి 21(వాయిస్ టుడే) గురువారం రోజున ఉదయం జరగబోయే శ్రీ మణి మాణిక్యేశ్వరి చండికాలయము (పాతబస్తీ గౌలిపురలోని మురాద్ మహల్ లో) మాత నూతన ఆలయం అమ్మవారి ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుంది కనుక అధిక సంఖ్యలో పాల్గొనాలని భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేసారు. రేపు జరగబోయే ప్రతిష్ట ముహూర్త కార్యక్రమానికి ఆవాహిత దేవత పూజలు, కళ్యాణ్యాసం, గర్తన్యాసం, యంత్రస్థాపన, మూర్తిస్థాపన, ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం మరియు బలి, పూర్ణాహుతి, మహాపూజ, వేద ఆశీర్వాచనం తీర్థ ప్రసాదం, ప్రసాదం సాయంత్రం అమ్మవారి సేవ ఊరేగింపు తదితర కార్యక్రమాలు ఉంటాయి కావున భక్తులందరూ తప్పకుండా హాజరై అమ్మవారి ఆశీర్వాదాలు మరియు తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా శ్రీ మణి మాణిక్యేశ్వరి చండీకాలయము దేవాలయ కమిటీ ప్రతినిధులు, ఆలయ కమీటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.



## సొంత నిధులు 40 లక్ష రూపాయలతో సిసి రోడ్డు వేయించిన తాజామాజీ ఉప సర్పంచ్ శివకుమార్ గౌడ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పటాన్చెరు మండల పరిధిలోని ఇంద్రేశం గ్రామపంచాయతీ లో ఉన్న ఇంద్ర ప్రస్థానం కాలనీలో. ఉన్న ప్రజలు సరైన రోడ్డు లేక ఇబ్బంది పడుతున్న సందర్భంలో ఇక్కడ నివాసం ఉన్న ప్రజలు తాజా మాజీ ఉపసర్పంచ్ శివ కుమార్ గౌడ్ ని కలవగా వెంటనే స్పందించి కాంట్రాక్టర్ ని సీసీ రోడ్డు రోడ్డు కి ఎంత ఖర్చు అవుతుంది అడగగానే సుమారు 40 లక్షల రూపాయల దాక ఖర్చు అవుతుందని అనగానే వెను వెంటనే గ్రామపంచాయతీ సభ్యులతో వెళ్లి ప్రజల సమక్షంలో సిసి రోడ్డు వేయడానికి శంకుస్థాపన చేశారు, ఈరోజు ఇంద్రేశం గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారికి పి.ఉష, ఈవో సుభాష్, ఎంపీటీసీ మానెమ్మ ల చేతుల మీదుగా సిసి రోడ్డులను ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రేశం తాజా మాజీ ఉప సర్పంచ్ శివ కుమార్ గౌడ్, గ్రామపంచాయతీ మాజీ సభ్యులు, గ్రామ పెద్దలు, కాలనీవాసులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఫిబ్రవరి 21) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిఒక్కరు చిత్తశుద్ధితో పనిచేశారని అలాగే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసి మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించి రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రిని చేసుకునే విధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీ దాసాంజనేయ స్వామి సహిత మల్లికార్జున స్వామి ఆలయ వార్షికోత్సవం

### జాతరలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఫిబ్రవరి 21) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో కౌన్సిలర్లు వనిత బుచ్చిరెడ్డి, నాచారం సునితమురళి యాదవ్ ల ఆధ్వర్యంలో ఈరోజు జరిగిన శ్రీశ్రీశ్రీ దాసాంజనేయ స్వామి సహిత మల్లికార్జున స్వామి ఆలయ 2వ వార్షికోత్సవం, జాతర మహోత్సవాలకు ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు హాజరయ్యారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్దలతో కలిసి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, దుండిగల్ మున్సిపల్ వైస్ చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్లు అర్కల అనంతస్వామి, జక్కుల కృష్ణ యాదవ్, ఆనంద్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, బౌరంపేట్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, గాజులరామారం డివిజన్ పార్టీ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, నాయకులు ఎంబరి ఆంజనేయులు, బైండ్ల గోపాల్, కామేష్, సోమరాజు, నర్సింహా రెడ్డి, తదితరులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యూనివర్సిటీ అభివృద్ధి నీ గాలికి వదిలి ముడుపులు దోచుకోవడం కోసం రోడ్ వేస్తున్న వీసి

### ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అలివేలి రాజు



సికింద్రాబాద్, ఫిబ్రవరి 21 (వాయిస్ టుడే ప్రతినిధి): యూనివర్సిటీ అభివృద్ధి నీ గాలికి వదిలి ముడుపులు దోచుకోవడం కోసం వీసి రవీందర్ యాదవ్ కొత్త రోడ్ వేయిస్తున్నారని ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అలివేలి రాజు ఒక ప్రకటన విడుదల చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ వీ సి రవీందర్ యాదవ్ అంగు ఆర్భటాలతో యూనివర్సిటీ నీ క్లోజ్డ్ క్యాంపస్ చేయిస్తు న్నా అని, అప్పుడు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఈ రోడ్ కు నిదులు మంజూరు చేసిందని మాయ మాటలు చెపుతున్నారన్నారు. ముందు గా ఆ రోడ్ వేస్తున్న ప్రదేశం నుండి అడిక్మేట్ ఫ్లైఓవర్ వరకు వందల కోట్ల రూపాయల విలువైన యూనివర్సిటీ భూములు పోతున్నా దీని పై విసి రవీందర్ యాదవ్ ఏ రోజు మాట్లాడ లేదనీ, విద్యార్థులకు తినడానికి సరియిన తిండి, ఉండడానికి సరియిన హాస్టల్ వసతులు లేవు ఈ విషయం గురించి విసి ఎప్పుడైనా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసి నిధులు తెచ్చారా అని విద్యార్థులు వాపోతున్నా రన్నారు. యూనివర్సిటీ అభివృద్ధినీ గాలికి వదిలేసి ముడుపులు దోచుకోవడం కోసం ఆ రోడ్ వేస్తున్న వీ సి రవీందర్ యాదవ్ వెంటనే.. విద్యార్థుల, మరియు యూనివర్సిటీ అభివృధి గురించి యూనివర్సిటీ భూముల కాపాడడం గురించి ఆలోచించాలన్నారు. పనులను నిలిపి వేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. యూనివర్సిటీ భూములను కాపాడే విధంగా యూనివర్సిటీ భూముల చుట్టూ కాంపౌండ్ వాల్ కట్టవల్సిదింగా కోరుతున్నామన్నారు.

## వినోద్ కుమార్ ఇంట వివాహ వేడుక

### వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్ , ఫిబ్రవరి 21( వాయిస్ టుడే ): ప్రముఖ వ్యాపారవేత్త, బిల్డర్ మాచర్ల వినోద్ కుమార్ ప్రథమ కుమారుడు కార్తీక్ రాజ్ వివాహం బుధవారం జ్యోతి, పి.నరేంద్రల కుమార్తె తనిష్కతో గుడి మల్కాపూర్ కింగ్స్ ప్యాలెస్ లో జరిగింది. ఈ వేడుకకు రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని వినోద్ కుమార్ సన్నిహితులు, శ్రేయోభిలాషులు, వివిధ రంగాల ప్రముఖులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరై వధూవరులు కార్తీక్ రాజ్, తనిష్కలకు శుభాభినందనలు తెలిపారు.

## డిప్యూటీ మేయర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన డిప్యూటీ కమిషనర్



సికింద్రాబాద్, ఫిబ్రవరి 21 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ డిప్యూటీ కమిషనర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సుభాష్ రావు, బుధవారం రోజు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మరియు కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి లను తార్నాక లోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ డిప్యూటీ కమిషనర్ సుభాష్ రావుకి పదవి బాధ్యతలు చేపట్టినందుకు గాను శుభాకాంక్షలు తెలియజేశారు.




## క్రైస్తవులపై దాడులను అరికట్టాలి చర్చిలు పాస్టర్లకు రక్షణ కల్పించాలి

### జి ఏ ఓ సి ఎల్ చైర్మన్ జి డేవిడ్ శాంతిరాజ్

సికింద్రాబాద్, ఫిబ్రవరి 21 (వాయిస్ టుడే ప్రతినిధి): గత మూడు నెలలుగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో క్రైస్తవులు పై దాడులు జరగడం దురదృష్టకరమని గ్లోబల్ అలయన్స్ ఆఫ్ క్రిస్టియన్స్ లీడర్స్ చైర్మన్ జి డేవిడ్ శాంతిరాజ్ అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి క్రైస్తవులపై దాడులను అరికట్టి చర్చిలు పాస్టర్లకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పాస్టర్లు క్రైస్తవ పాఠశాల ప్రిన్సిపాల్ నర్సులపై దాడులు చేయడం, వైద్య శిబిరాల్లో వైద్య పరికరాలను ధ్వంసం చేయడం జరిగిందని తెలిపారు. జన్వాడ చర్చిలో కొంతమందిని చితిక బాదరని, ధనవాయిపేటలో న్యూ బెతెస్థ చర్చిని మతోన్మాద వాదులు బూడిద చేశారని మానవత్వం ఉన్న వారు ఇలా ప్రవర్తించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. మూడు నెలల లోపే 20 చర్చీలు సంఘస్తులపై రకరకాల దాడులు జరిగాయని వీటిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి దాడులు నివారించడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి ప్రార్థనలు జరుపుకునే విధంగా చర్చిలు పాస్టర్లకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ డిజిపి స్వరంజిత్ సేన్, డేనియల్ ఆడమ్స్, బిషప్ విల్సన్, మత్తయ్య, వెంకట్ రాజ్ తదితరులు హాజరై మాట్లాడారు.

## ఇబ్రహీంపట్నం ఏసీపీగా కెవిపి రాజ్



ఇబ్రహీంపట్నం: ఫిబ్రవరి21(వాయిస్ టుడే) ఇబ్రహీంపట్నం నూతన ఏసీబీగా కేవీపీ రాజు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఎన్ఎస్ యుఐ నియోజకవర్గ అధ్యక్షుడు నంద కిషోర్, నాయకులు. అలాగే శాంతి భద్రతలపై మరియు నియోజకవర్గంలో ఉన్న ఇంజనీరింగ్ కాలేజీలో ఇతరత్రా యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చొరవ చూపాలని ఏసిపి కెవిపి రాజును ప్రత్యేకంగా కోరిన ఎన్ఎస్ యుఐ నాయకులు. ఇంజనీరింగ్ విద్యార్థులు ఎలాంటి మత్తు పదార్థాలకు దుశ్చర్యలకు పాల్పడవద్దని ఏసిపి కెవిపి రాజ్ పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గంలో శాంతిభద్రతలకు విగాథం కలిగించకుండా ప్రజలు సహకరించాలని తెలిపారు.

# ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబీవీపీ మూకదాడి

### ఏబీవీపీ దాడిని ఖండించిన రాష్ట్ర అధ్యక్షుడు మూర్తి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాథోడ్ సంతోష్, కార్తిక్

### నేడు జిల్లా వ్యాప్తంగా ఏబీవీపీ దిష్టిబొమ్మ దగ్ధానికి పిలుపు

కూకట్పల్లి : ఫిబ్రవరి 21(వాయిస్ టుడే) కూకట్ పల్లి జెఎన్ టి యు హెచ్ క్యాంపస్ లో ఎస్ఎఫ్ఐ విద్యార్థుల సమస్యలు తెలుసుకుందామని వెళ్లిన ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకత్వంపై బుదవారం ఎబివిపి గుండాలు చేసిన దాడిని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కమిటీ ఖనదించింది. ఈ సందర్భంగా కూకట్ పల్లి జెఎన్ టి యు హెచ్ లో విద్యార్థులు సమస్యలు తెలుకోవడానికి ఎస్ఎఫ్ఐ బృందం విద్యార్థులతో మాట్లాడి వస్తున్న సందర్భంలో ఎస్ఎఫ్ఐ నాయకులతో ఎబివిపి నాయకులు దిలీప్ మరియు కొంతమంది అసభ్య పదజాలంతో ఘర్షణకు దిగుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కార్తీక్, ఇతర నాయకులపై దాడిచేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు మూర్తి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ కూకట్ పల్లి మండల అధ్యక్షుడు సుమంత్ కి బూతులు తిడుతూ 10 నుండి 20 మంది ఎబివిపి నాయకులు దాడి చేసి చొక్కా చించి గాయపరిచారు. ఈ చర్యలను ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. గతకాలంగా జెఎన్టీయుహెచ్ లో ఎబివిపి ఆరాచకాలకు పాల్పడుతుందని, విద్యార్థుల సమస్యలు పరిష్కారం కోసం పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ పై ఓర్వలేక దాడులు చేస్తోందని, గతంలో సంగారెడ్డి, కరీంనగర్, మహబూబ్ నగర్ జిల్లాలో దాడులకు పాల్పడ్డారన్నారు. విద్యార్థుల సమస్యలపై నికార్సుగా పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ ఎదుగుదలను ఓర్వలేక భౌతికంగా దాడులు చేస్తున్నారని, నిజంగా ఎబివిపి చిత్తశు ద్ధి ఉంటే విద్యార్థులు సమస్యలపై పోరాడాలని భౌతికంగా దాడులు చేస్తే సహించబోమని వారు తెలిపారు. ఈ దాడులను నిరసనగా రేపు జిల్లా వ్యాప్తంగా దిష్టిబొమ్మల దగ్ధానికి పిలుపునిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కార్తీక్, జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ పిలుపునిచ్చారు. ఇకనైనా దాడుల సంస్కృతి ఎబివిపి మానుకోవాలని లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.



# బిజెపి మోది ప్రభుత్వం శాతవాహన యూనివర్సిటీకి 20 కోట్ల నిధులు కేటాయించడంపై బిజెపి శ్రేణుల సంబరాలు

**యూనివర్సిటీ వద్ద ప్రధాని మోదీ, ఎంపీ బండి సంజయ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం**

**యూనివర్సిటీలను బిజెపి ప్రభుత్వం బలోపేతం చేసింది**

**ప్రపంచంతో పోటీపడే విధంగా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దుతున్న ఘనత మోడీ ప్రభుత్వందే**



కరీంనగర్ ఫిబ్రవరి 21(వాయిస్ టుడే)కరీంనగర్లోని శాతవాహన విశ్వవిద్యాలయానికి ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్షణ అభియాన్ పథకం కింద 20 కోట్లు మంజూరైన సందర్భంగా కరీంనగర్ బిజెపి అసెంబ్లీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. యూనివర్సిటీ వద్ద స్వీట్లు పంపిణీ చేసి ప్రధాని మోదీ, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీని ఉన్నతంగా తీర్చిదిద్దడానికి మోడీ ప్రభుత్వం విశేష కృషి చేస్తుందన్నారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ బండి సంజయ్ కుమార్ కృషితో లోగడ యూనివర్సిటీకి యుజిసి 12బిహోదా లభించిందన్నారు. ముఖ్యంగా ఉచ్చతర్ అభియాన్ పథకం కింద శాతవాహన యూనివర్సిటీ కి 20 కోట్ల నిధులు మంజూరు కావడం సంతోషకరమన్నారు. ప్రధానంగావిశ్వవిద్యాలయంలో పరిశోధనలు, ప్రాజెక్టుల విస్తరణ కోసం, యూనివర్సిటీని మరింత బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, దీంతో యూనివర్సిటీ స్వరూపమే మారిపోనుందన్నారు. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాలకు కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా నిధులు మంజూరు అవుతున్నాయని, అందులో శాతవాహన యూనివర్సిటీ కూడా ఉండడంగొప్పవిషయమన్నారు. బిజెపి ప్రభుత్వం యూనివర్సిటీలను బలోపేతం చేయడానికి గత కొన్నేళ్లుగా ప్రయత్నాలు చేస్తుందని , అందులో భాగంగానే ప్రధానమంత్రి ఉచ్ఛతర్ శిక్షణ అభయాన్ పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టడమే కాకుండా, ప్రపంచం తోనే ఇక్కడి విద్యా వ్యవస్థ పోటీపడే విధంగా యూనివర్సిటీలను తీర్చిదిద్దుతున్న ఘనత మోడీ ప్రభుత్వం దేనన్నారు. శాతవాహన యూనివర్సిటీకి 20 కోట్ల నిధులు మంజూరు కావడం పట్ల, యూనివర్సిటీ విద్యార్థులు, ప్రొఫెసర్లు, లెక్చరర్లు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు ఇట్టి కార్యక్రమంలో మాజీ మేయర్ డ.శంకర్ అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్ జిల్లా మీడియా సెల్ కన్వీనర్ కటకం లోకేష్ జిల్లా ఆఫీస్ ఇంచార్జి గుంజేటి శివకుమార్ జిల్లా అధికార ప్రతినిధి స్వామి సుధాకర్ పటేల్ రాష్ట్ర ఎస్ సీ సెల్ కార్యదర్శి జాడి బాలరెడ్డి జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్ అవుదుర్తి శ్రీనివాస్ పాదం శివరాజ్ పర్వతం మల్లేశం ఉప్పర్పల్లి శ్రీనివాస్ సంపత్ వేదం మామిడి రమేష్ రవిందేరెడ్డి పాశం తిరుపతి నరేందర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు

## షబ్బీర్ అలీని మర్యాదపూర్వకంగా కలిసిన భైరి ప్రశాంత్ గౌడ్



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఫిబ్రవరి 21) : ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ విభాగాల రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ మర్యాదపూర్వకంగా భైరి ప్రశాంత్ గౌడ్ కలిశారు. కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి, పలు సమస్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమం లో కొంపల్లి మున్సిపాలిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చల్ల మాధవి గోపాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పూర్ణచందర్ రావు పాల్గొన్నారు.

## విజయ్ సింహపై బోరబండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

**డబల్ బెడ్ రూమ్ ఇప్పిస్తానని ఐదు లక్షల దోచుకున్న విజయ్ సింహ**



జూబ్లీహిల్స్ ఫిబ్రవరి 21 (వాయిస్ టుడే) బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం గత కొన్ని రోజులుగా ఉంటున్న పాత ఇళ్లను తొలగించి వాటి స్థలంలో డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇప్పిస్తామని బాధితులకు ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. డబల్ బెడ్ రూమ్ ఎంపిక జాబితాలో పేరు రాపించి బెడ్ రూమ్ ఇప్పిస్తానని పలువురుతో ఎమ్మెల్యే అనుచరుడుగా చెప్పుకునే విజయసింహ బోరబండ టిఆర్ఎస్ కోఆర్డినేటర్ విజయ్ సింహ అయిదు లక్షలలో వసూలు చేసినట్టు బాధితులు వాపోయారు. డబ్బులు ఇవ్వమని అడిగినందుకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయంటూ బాధితులు వాపోతున్నారు. మరో 20 మంది దగ్గర కూడా లక్షల్లో వసూలు చేశాడని స్థానికులు తెలియజేశారు అతడిని కచ్చితంగా శిక్షించి తమ డబ్బులు తమకు ఇప్పించి డబల్ బెడ్ నుంచి న్యాయం చేయాలంటూ బోరబండ పోలీస్ స్టేషన్లోని ఫిర్యాదు ఇచ్చారు విజయ్ సింహ ఆకృతాలకు హద్దు అదుపు లేకుండా పోతుంది: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అనుచరులు అయినటువంటి విజయసింహ అకృతాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది అంటూ మహిళలు వాపోతున్నారు. డబల్ బెడ్ రూమ్లో పేరు చెప్పి తనను లొంగదీసుకుని శారీరకంగా వాడుకొనడమే కాకుండా రెండు లక్షలు కాజేసి ఆమెను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని తెలిపింది. తనకు ప్రాణహాని ఉంది కాపాడాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని మరియు హైదరాబాద్ కమిషనర్ విజయ్ కుమార్ కి ఆవేదనతో వేడుకున్నారు ..



## రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ కమిటీ చైర్మన్‌గా నేడు ప్రమాణ స్వీకారం

**అహ్మతుల్లా హుస్సేన్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నేత సిరాజ్ హుస్సేన్**

కరీంనగర్ ఫిబ్రవరి 21(వాయిస్ టుడే)ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత అజ్మతుల్లా హుస్సేని తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ కమిటీ చైర్మన్ గా నియమితులై నేడు ప్రమాణస్వీకారం చేపట్టిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎస్.కె. సిరాజ్ హుస్సేన్ నాంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఫిరోజ్ ఖాన్ కలిసి అజ్మతుల్లా హుస్సేన్ పదవీ బాధ్యతల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం, సరైన గౌరవం లభిస్తుందని, అజ్మతుల్లా హుస్సేన్ దశాబ్ద కాలంగా వారు కాంగ్రెస్ పార్టీ కోసం చేస్తున్న సేవలను, నిర్వహించిన బాధ్యతలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రాష్ట్ర బోర్డు కమిటీ చైర్మన్ గా వారిని నియమించడం హర్షించదగ్గ విషయమని, రాజకీయాలలో రాణించాలనుకునే యువతకు కాంగ్రెస్ పార్టీ సరైన వేదిక అని అన్నారు

## ఇద్దరు అంధులకు చూపును అందించిన కుటుంబానికి అభినందన పత్రం..!



పెద్దపల్లి జిల్లా: జనవరి. 21 (వాయిస్ టుడే) గోదావరిఖని: హనుమాన్ నగర్ లో ఈ నెల 11న అకాల మరణం చెందిన కొయ్యల ఎల్లయ్య అనే సింగరేణి రిటైర్డ్ కార్మికుని నేత్రాలను, కుంటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్ ద్వారా దానం చేసి, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని నేత్రదాత నివాసంలో బుధవారం నేత్రదాతకు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నేత్రదాత ఎల్లయ్య సంస్మరణ సభను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సదాశయ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జిల్లా అధ్యక్షుడు అరెపల్లి రాజమౌళి, రాష్ట్ర ప్రతినిధులు కే.ఎస్.వాసు, గోదావరిఖని పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ... నేత్రదానం, అవయవ దానం, దేహదానం ఆవశ్యకతపై అవగాహన కల్పించి, నేత్రదాత కుటుంబ సభ్యులను అభినందించారు. నేత్రదాత కుమారులు, కోడళ్లు కొయ్యల మల్లేష్-స్వప్న, రమేష్-కృష్ణవేణి, కూతురు-అల్లుడు సుభద్ర-రాంచందర్, మనుమాండ్లు, మనుమరాళ్లు తరుణ్, హర్షవర్ధన్, శివకుమార్, శివాణికృష్ణ, బిందును అభినందిస్తూ సదాశయ ఫౌండేషన్ ద్వారా అభినందన పత్రాన్ని కుటుంబ సభ్యులకు ఫౌండేషన్ ప్రతినిధులు అందజేశారు.

## గొర్రెల మేకల వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కలిసిన కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్



కరీంనగర్ ఫిబ్రవరి 21(వాయిస్ టుడే)బుధవారం రోజున బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ తెలంగాణా గొర్రెల మేకల పెంపక వృత్తిదారుల సంగ నాయకులు కలిసి గొర్ల కపరుల సమస్యలు మరియు రెండో విడత నగదు బదిలీ గొర్ల కాపర్లకు ఎక్స్రేషియా పెన్షన్ గొల్ల కురుమల సహకార సంఘాల అభివృద్ధి పలు అంశాల పై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మంత్రి సానుకూలంగా స్పందించి, రెండో విడత నగదు బదిలీ విషయంపై ప్రభుత్వం చర్చిస్తుందని త్వరలో నగదు బదిలీపై నిర్ణయం తీసుకుంటామని తెలపడం జరిగింది అలాగే ఎవరైనా డీడీలు వెనక్కి తీసుకునే ఉంటే తీసుకోవచ్చు మళ్లీ సమయానికి డీడీలు కట్టినప్పుడు మళ్లీ వర్తిస్తుందని తెలిపారు ఈరోజు మంత్రిని కలిసిన తెలంగాణ గొర్రెల మేకల పెంపకం వృత్తి దారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, కరీంనగర్ జిల్లా నియోజకవర్గ అధ్యక్షులు సందబోయిన ప్రసాద్ యాదవ్, కన్వీనర్ రాధారపు కుమార్ యాదవ్ తదితరులు ఉన్నారు.



## ఆదర్శనగర్ పూరిళ్ళు బాధితులకు అండగా ఎంపీ బండి సంజయ్

కరీంనగర్ ఫిబ్రవరి 21(వాయిస్ టుడే)కరీంనగర్ పట్టణంలోని ఆదర్శ నగర్ ప్రాంతంలో అగ్ని ప్రమాదానికి గురైన దాదాపు 30పూరి గుడిసెల బాధిత కుటుంబాల కు ఎంపీ బండి సంజయ్ కుమార్ అండగా నిలిచారు అక్కడి నిరుపేద కుటుంబాల కోసం కరీంనగర్ బిజెపి శ్రేణుల ద్వారా అవసరమైన నిత్యావసర వస్తువులు వంట పాత్రలను ఇతర సామాగ్రిని అందించారు బాధితుల కోసం బుధవారం ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజన సదుపాయం కల్పించారు. జిల్లా కలెక్టర్ తో మాట్లాడి బాధితులకు తగిన న్యాయం చేయాలని ఎంపీ బండి సంజయ్ కుమార్ కోరారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికకై రవీందర్ రెడ్డి దాఖలు

**ప్రతిపాదించిన ఫతేనగర్ కార్పొరేటర్ సతీష్ గౌడ్**




బాలానగర్ : ఫిబ్రవరి 21(వాయిస్ టుడే) రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తర్వాత మొట్టమొదటిసారిగా జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం బుదవారం వాడి వేడిగా జరిగింది. ఎట్టకేలకు జీహెచ్ఎంసీ కొత్త కౌన్సిల్ తో పాలకమండలిని త్వరలో కొలువుతీరానుందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా బీఆర్ఎస్ పార్టీ బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి జీహెచ్ఎంసీ రిటర్నింగ్ అధికారికి నియామక పత్రాలను దాఖలు చేశారు. ఈ విషయాన్ని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ప్రతిపాదించి బలపరిచారు.

## వ్యాయామశాల నిర్వాహకుల మధ్య బిల్డింగ్ యాజమాన్యం మధ్య వివాదం




కంటోన్మెంట్, ఫిబ్రవరి 21 (వాయిస్ టుడే ప్రతినిధి) కంటోన్మెంట్ నియోజకవర్గం లోని కారా?నాలో ఉన్న వ్యాయామశాల నిర్వాణ వివాదాస్పదంగా మారింది . బిల్డింగ్ యజమాని , వ్యాయామశాల నిర్వాహకుల మధ్య వివాదం నెలకొనడంతో ఆ ప్రాంతాల్లో కొంచెం వాతావరణం నెలకొంది. వివరాల్లో కెళ్తే కారా?నాలోని మెక్ డోనాల్డ్ బేకరీ పైన ఉన్న అర్జున్ గౌడ్ విజయ, వనిత అనే వారి వద్ద లీజ్ అగ్రిమెంటు చేసుకొని పద్మశ్రీ అనే ఓ మహిళ వ్యాయామశాలను నిర్వహిస్తున్నారు. 10 లక్షలు అడ్వాన్స్ ఇచ్చి నెలకు మూడు లక్షలు కిరాయితో 2018 సంవత్సరం నుండి 8 సంవత్సరాల వరకు వ్యాయామశాల నిర్వాహనకు అగ్రిమెంట్ ఉందని నిర్వాహకులు వెల్లడించారు. కాగా ఎలాంటి నోటీసు, సమాచారము ఇవ్వకుండా తమ వ్యాయామశాలను ఖాళీ చేయాలని జిమ్ లో ఉన్న వారిని వెళ్లగొట్టి బౌన్సర్లను తీసుకొచ్చి నాపై దౌర్జన్యానికి దిగారని వారు వాపోయారు. తమకు జరిగిన అన్యాయాన్ని నగర పోలీసు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం జరిగేలా ఫిర్యాదు చేస్తామని వారు వెల్లడించారు. తాము బ్యాంకు లోన్ తీసి అప్పులు చేసి దీనిమీద జీవనాధారం ఏర్పరచుకొని జీవిస్తున్న తమకు ఎలాంటి ప్రత్యామ్నాయం లేదని మాకు కొంత సమయం కూడా ఇవ్వకుండా ఇలా ఇబ్బంది పెట్టటం మా వ్యాపారాన్ని దెబ్బతీయటం సమంజసం కాదని వారు అన్నారు.

## శ్రీ నాభిశీల బొండ్రాయి ప్రాతిష్టాపన మహోత్సవం

**ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**



శేరిలింగంపల్లి : ఫిబ్రవరి 21(వాయిస్ టుడే) బుధవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి గ్రామంలో శ్రీ నాభిశీల బొండ్రాయి ప్రాతిష్టాపన మహోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సాయి బాబా పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో ప్రతి గ్రామంలో బొడ్రాయిని పూజించే సంప్రదాయం మన పూర్వీకుల నుంచి వస్తుందన్నారు.గ్రామంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని , ఎలాంటి అభశుభాలు జరుగకుండా ఉండలని పూర్వకాలంలో మన పెద్దలు బొడ్రాయి ని ప్రతిష్టించే వాళ్లు అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. అమ్మ వారి ఆశీర్వదం ఎల్లప్పుడు ప్రజలపై ఉండలని అమ్మ వారిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు రామరాజు, అనిల్, రాజు ముదిరాజు, శ్రీశైలం మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విజయ సంకల్ప యాత్రకు ప్రచార రథాలు సిద్ధం

**జెండా ఊపి ప్రారంభించిన మల్కా కొమురయ్య**



కంటోన్మెంట్, ఫిబ్రవరి 21 (వాయిస్ టుడే ప్రతినిధి) మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోనీ తాడబండ్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గానికి ఏడు అసెంబ్లీ స్థానాలకు ఏడు ప్రచార రథాలకు బిజెపి రాష్ట్ర నాయకుడు మల్క కొమురయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా విజయ సంకల్ప యాత్ర (బస్సుయాత్ర)లో బాగంగా మన ప్రదనా మంత్రి నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాన మంత్రి కావాలన్న ఆశయంతో మూడోసారి మోదీ మల్కాజిగిరి లో బిజెపి పక్క అనే నినాదం తో ప్రజల్లోకి వెళ్తామని తెలియజేశారు అనంతరం బిజెపి ప్రచార రథంలకు వాహన పూజ నిర్వహించి జెండా ఊపారు. ప్రారంభించారు ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ ప్రారంభం

కరీంనగర్ ఫిబ్రవరి 21(వాయిస్ టుడే)కరీంనగర్ లోని సిపిటిసి నందు సంగారెడ్డికి చెందిన 235 సివిల్ కానిస్టేబుల్స్ గా ఎంపికైన 235 అభ్యర్థులకు గాను 9 నెలల బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ బుధవారం నాడు ప్రారంభమైంది ఈ కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగాన్ని ఎంచుకొని, ఎంపిక కావడం ప్రజలకు సేవ చేసేందుకు గొప్ప అవకాశం అన్నారు. ఇతర శాఖలకంటే పోలీసుశాఖ ద్వారా ప్రజలకు సేవలు అందించేందుకు ఎక్కువ అవకాశం ఉంటుందన్నారు. సమాజంలో ఎటువంటి సమస్యలు ఉత్పన్నమైన ప్రజలకు తక్షణమే అందుబాటులో ఉండేది పోలీసే అన్నారు. చట్టాన్ని అమలుపరిచే బాధ్యత పోలీసు శాఖపై ఉంటుందన్నారు రానున్న 30 సంవత్సరాలు పోలీస్ శాఖ తరపున ప్రజలకు సేవలు అందించే బాధ్యత తమరిపై ఉంటుందన్నారు అందుకని శిక్షణలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా నేర్చుకోవాలన్నారు అభ్యర్థులందరికీ టీమ్ స్పిరిట్ ఉండాలన్నారు పోలీసు ఉద్యోగం చేయాలంటే ప్రతి అభ్యర్థికి ఫిజికల్ ఫిట్నెస్ ఎంతో అవసరమని శిక్షణలో భాగంగా మెరుగైన శారీరక శిక్షణను ఇక్కడ ఇన్స్ట్రక్టర్ లు అందిస్తారని తెలిపారు. ట్రైనీ క్యాడట్లకందరికి మెరుగైన శిక్షణ అందించాలని, శిక్షణలో రాష్ట్రంలో కరీంనగర్ సీపీటీసీ మొదటి స్థానంలో ఉండేందుకు కృషి చేయాలని సూచించారు శిక్షణలో అనేక విషయాలు క్షుణ్ణంగా నేర్చుకుని పోలీస్ శాఖ పేరు ప్రతిష్టలు పెంపొందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ తో పాటుగా ప్రిన్సిపల్ అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ఏ లక్ష్మీనారాయణ సి పి టి సి ఏ సి పి వేణుగోపాల్ ఏ ఆర్ ఏసిపి ప్రతాప్ లు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## వనదేవతలకు పూజా చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

పెద్దపల్లి జిల్లా: జనవరి. 21 (వాయిస్ టుడే) గోదావరిఖని: గోదావరి నది ఒడ్డున సమ్మక్క సారలమ్మ వనదేవతల జాతర సందర్భంగా ఈరోజు రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ సతీ సమేతంగా సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాల్లో పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని నిలువెత్తు బంగారం సమర్పించారు. రెండు సంవత్సరాలకు ఒకసారి కుంభమేళా లాగా జరిగే వనదేవతల జాతర నిజంగా చాలా ఆధ్యాత్మికమైన జాతర అని సమ్మక్క సారలమ్మలను దర్శించుకోవడం అంటే ప్రకృతి మాత ఆశీర్వచనాలు తీసుకోవడం జరిగింది ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ దంపతులతో పాటు, కార్పొరేటర్లు,జాతర కమిటీ చైర్మన్ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు మరియు ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ విభాగాల అధ్యక్షులు, పలు విభాగాల నాయకులు, కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వంట పాత్రలు పంపణీ

కరీంనగర్ ఫిబ్రవరి 21(వాయిస్ టుడే)కరీంనగర్ పట్టణములోని ఆదర్శ నగర్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వస్వము కోల్పోయిన నిరుపేదలు, గుడిసెలో నివశిస్తు కూలి పనిచేసుకుంటూన్నా 19 మంది కుటుంబాలకు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యములో వంట పాత్రలు, బ్లాంకెట్స్ మరియు టార్పలిన్స్ పంపణీ చేశారు. కార్యక్రమములో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పి.కేశవ రెడ్డి, సెక్రటరీ ఊట్కూరి రాధాకృష్ణ రెడ్డి, కమిటీ సభ్యులు ఇంజనీర్ కోల అన్నా రెడ్డి, ఎలగందుల మునిందర్, బోడ సుధాకర్, ఇండియన్ రెడ్ క్రాస్ యూత్ కోర్డినేటర్ ఊట్కూరి యస్వంత్ రెడ్డి, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సాంబరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించిన ముద్దసాని

నర్సంపేట(వాయిస్ టుడే) చెన్నారావుపేట సొసైటీ మాజీ చైర్మన్, సొసైటీ డైరెక్టర్ స్వర్గీయ రాధారపు సాంబ రెడ్డి చిత్రపటం వద్ద సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి నివాళులర్పించారు. స్వర్గీయ రాధారపు సాంబరెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం రోటరీ క్లబ్, రెడ్డి సంఘం, మిత్ర బృందంల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని సాంబరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అలాగే సొసైటీ కి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జంగిలి రాజు, మజ్జిగ రాంబాబు, మహమ్మద్ బషీర్, ఇస్లావత్ గోపి, జున్నుతుల రమాదేవి మహేందర్ రెడ్డి, సొసైటీ సీఈఓ చిట్టె రవి, పాల్గొన్నారు.



# కమలం గూటికి చేరిన ఆరే రవీందర్..!

**- ఎంపీ ధర్మపురి అరవింద్ సమక్షంలో బీజేపీలో చేరిన ఆరే రవీందర్**

**- బీఆర్ యస్ పార్టీ నుంచి బీజేపీలోకి 50 మంది చేరిక..**

**- పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎంపీ..**



ఇందూరు, ఫిబ్రవరి21, వాయిస్ టుడే ప్రతినిధి: భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలనకు ఆకర్షితులై బుధవారం బాల్కొండ నియోజకవర్గంలోని భింగల్ మండలం మెండోరా సీనియర్ నాయకులు ఆరే రవీందర్ ఇటీవలే బీఆర్ యస్ పార్టీకి రాజీనామా చేసి బుధవారం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సమక్షంలో బిజెపిలో చేరారు. బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ ఆధ్వర్యంలో ఆరే రవీందర్ తో పాటు సుమారు 50 మంది బీఆర్ యస్ పార్టీ నాయకులు బీజేపీలో చేరారు. వారిని ఎంపీ ధర్మపురి అరవింద్ సాదరంగా బీజేపీలోకి ఆహ్వానించారు. ఆరే రవీందర్ తో పాటు బీజేపీలో 50 మంది నాయకులు చేరికతో బాల్కొండ, భింగల్ మండలంలో బీజేపీ మరింత బలపడుతుందని ఎంపీ అరవింద్ సంతోషం వ్యక్తం చేశారు. ఆరే రవీందర్ మాట్లాడుతూ... ప్రధాని మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా నేతృత్వంలోని ప్రభుత్వం దేశాభివృద్ధికి తీసుకుంటున్న నిర్ణయాల కారణంగానే బీజేపీలో చేరినట్టు వారు తెలిపారు. బీజేపీ అవలంబిస్తున్న విధానాలు తమని ఆకర్షించడంతో.. పార్టీ మారాల్సి వచ్చిందన్నారు. రాజకీయాల్లో ఉండి ప్రజా సేవ చేయాలనే పార్టీలోకి వచ్చామని స్పష్టం చేశారు. ఇందూరు ఎంపీగా ధర్మపురి అరవింద్ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో తక్కురి అంజయ్య, పార్వతి శ్రీనివాస్,బాబురావు,దడువే రవి,అల్లిపు నర్సింగ్,కనక నరసయ్య, సునీల్,వాల్గోట్ బాబురావు, రమేష్, గంగాధర్, బొడిగే లింబద్రి గౌడ్ ,శ్రీనివాస్ గౌడ్ ,భాస్కర్ ప్రదీప్, గణపతి, వెంకన్న ,సునీల్, గణేష్, సప్పల సురేష్, బాబు, మల్లేష్ గౌడ్, రాంచందర్ గౌడ్, నారాయణ గౌడ్, కుంట సుమన్,రాజేశ్వర్ పటేల్ బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ మరియు బాల్కొండ నియోజకవర్గ కన్వీనర్ మల్కన్న గారి మోహన్, భీంగల్ మండల అధ్యక్షులు మహిపాల్, పట్టణ అధ్యక్షులు నర్సయ్య ఉన్నారు...

## బోయినపల్లి ఎంపీపీ పై విగిన అవిశ్వాసం



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఫిబ్రవరి 21: బారాస పార్టీకి చెందిన మండల పరిషత్ అధ్యక్షుడు పర్లపెల్లి వేణుగోపాల్ పై ఇటీవల పెట్టిన అవిశ్వాస తీర్మానం సభ్యులు హాజరు కాకపోవడంతో బుధవారం వీగిపోయింది.సొంత పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీలు ఎంపిపి పై అవిశ్వాస ప్రతిపాదనను వేములవాడ ఆర్డీవో మధుసూదన్ కు జనవరి 29 న అందించారు.ఈ మేరకు ఆర్డీవో ఫిబ్రవరి అయిదు న ఎంపీటీసీ సభ్యులకు ఆర్డీవో నోటీసులు జారీ చేయగా బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఎంపిటిసి లు ప్రవేశపెట్టిన అవిశ్వాసంతో ఎంపీపీ పర్లపెల్లి వేణుగోపాల్ చాకచక్యంగా వ్యవహరించి తన పదవిని నిలబెట్టుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పై వచ్చిన అవిశ్వాసం పై ఆర్డీవో మధుసూదన్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మండల ఎంపీటీసీ సభ్యులు ఒక్కరు కూడా హాజరు కాకపోవడంతో అవిశ్వాసం విగిపోయినట్లు ఆర్డీవో మధుసూదన్ తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో జయశీల, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## గద్దె పైకి సారలమ్మ ...



కరీంనగర్ ఫిబ్రవరి 21(వాయిస్ టుడే)కరీంనగర్ మండలంలోని బొమ్మకల్, నగునూరు, కొత్తపల్లి మండలంలోని రేకుర్తి, చింతకుంట గ్రామాల్లో వైభవంగా గద్దెద్ద పైకి సారలమ్మ తీసుకొస్తున్న కోయ పూజారులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## జగద్గురు గీత ఆశ్రమంలో వార్షికోత్సవాలు

తొర్రూరు ఫిబ్రవరి 21, వాయిస్ టుడే : మండలం పరిధిలోని వెలికట్ట గ్రామ సమీపంలోని శ్రీ జగద్గురు గీత ఆశ్రమంలో బుధవారం 19వ ఆశ్రమ వార్షికోత్సవమును రెండవ రోజు ఆ ఆశ్రమ నిర్వాహలు ఘనంగా నిర్వహించారు. లోకానికంతటికి క్షేమం కలగాలని ఆశ్రమంలో లలితా విశ్వశాంతి యజ్ఞమును నిర్వహించారు.అనంతరం అనేకనేక అంశాల పైన ప్రవచించిన మహాత్ములందరూ మానవులంతా భక్తి జ్ఞాన మార్గాలలో పయనించి ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి చేరుకోవాలని తెలిపారు. శ్రీ జగద్గురు గీత ఆశ్రమ వ్యవస్థాపకులు పూజ్య బ్రహ్మశ్రీ జ్ఞాన చైతన్యానంద స్వామీజీ మాట్లాడుతూ భక్తి అనగా కేవలం మనసుకు నచ్చినది, మనసుకు తోచినది మాత్రమే కాదని, శాస్త్రాలు మహాత్ములు తెలిపినట్లుగా ఉండాలన్నారు. నేటి కాలంలో భక్తి మార్గం ఎంతో వ్యాపిస్తుంది అయితే శాస్త్రాలలో తెలిపినట్లుగా జ్ఞానంతో కూడిన భక్తియే ఎంతో అవసరం అన్నారు. దేవుడు ఎక్కడో ఉన్నాడని పరుగెత్తడం భ్రాంతి జ్ఞానమని, దేవుడు అన్ని జీవులలో అంతటా ఉన్నాడని తెలుసుకోవడమే బ్రహ్మజ్ఞానమని, మూఢవిశ్వాసాలు వదిలి జీవహింసను మాని అజ్ఞాన అంధకారాన్ని తొలగించుకొంటేనే ఆత్మజ్ఞానం పొందవచ్చని శాస్త్రాలు, మహాత్ములు ఈ ప్రపంచానికి తెలుపుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ శ్రీహరి తీర్థ స్వామీజీ,బ్రహ్మశ్రీ ప్రణవానంద స్వామీజీ, పూజ్యశ్రీ పరమేశ్వరి మాతాజీ లు ప్రవచించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మేడారంలో ఎక్కడ చూసినా జనసంద్రం.. దారులన్నీ అటువైపు

**(వాయిస్ టుడే)**



మేడారం కిక్కిరిసింది.. జనసంద్రంగా మారిపోయింది. దారులన్నీ అటువైపే అన్నట్టుగా అక్కడి పరిస్థితులు తలపిస్తున్నాయి. నేడు మహాజాతర ప్రారంభం సందర్భంగా సమ్మక్క-సారలమ్మల భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు దీంతో ఆలయం ప్రాంగణాలన్నీ భక్తులతో నిండిపోయాయి. భక్తులు పెద్ద సంఖ్యలో జంపన్నవాగులో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు.

కాగా మేడారం మహాజాతరకు సర్వం సన్నద్ధమైంది. నేడు (బుధవారం) సారలమ్మర రాకతో నాలుగు రోజుల జాతర షురూ అయ్యింది. ఈ మేరకు ఈ రోజు తెల్లవారుజాము నుంచే తల్లి కొలువైన కన్నెపల్లిలో కార్యక్రమాలు మొదలయ్యాయి. పొద్దున్నే సారలమ్మ ఆలయాన్ని శుద్ధి చేసి అలికి ముగ్గులతో అలంకరించారు. ప్రధాన పూజారి అయిన కాక సారయ్య పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఇక ఈ రోజు సాయంత్రం ఆదివాసీ పూజారులు రహస్య పూజలు చేస్తారు. ఈ సమయంలోనే పూజారి సారయ్యను సారలమ్మ ఆవహిస్తుంది. తర్వాత సారలమ్మను (సారయ్య రూపంలో) ఆలయం నుంచి గద్దెల వైపు పూజారులు తీసుకొస్తారు. ఇక ఈ రోజు రాత్రి పగిడిద్దరాజు, గోవిందరాజులను కూడా గద్దెలపైకి తీసుకొస్తారు. మహాజాతర మొదలవనున్న వేళ మేడారం ఇప్పటికే జనసంద్రంగా మారిపోయింది. దారులన్నీ అటువైపే అన్నట్టుగా పరిస్థితి మారిపోయింది.

## జాతరలో భక్తుడికి గుండెపోటు



(వాయిస్ టుడే) ఫిబ్రవరి 21: మేడారం సమ్మక్క సారక్క జాతరలో ఓ భక్తుడికి గుండెపోటు రావడంతో రెస్క్యూ టీమ్ కాపాడింది. పెద్దపల్లి జిల్లాకు చెందిన రాజు అనే వ్యక్తి ఈరోజు దర్శనం కోసం క్యూ లైన్ లో ఉండగా ఒకసారిగా గుండెనొప్పి రావడంతో శ్వాస తీసుకునేందుకు ఇబ్బంది పడ్డాడు. గమనించిన రెస్క్యూ సిబ్బంది వెంటనే అతడికి కృత్రిమ శ్వాస అందించారు. అనంతరం హుటాహుటిన స్థానిక ఆసుపత్రికి తరలించారు.





# తల్లిదండ్రుల ఉపాధ్యాయుల శ్రమకు గుర్తింపునివ్వాలి

**చదువుకుంటున్న పాఠశాలకు, పెంచిన తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలి**

**భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదిగేందుకు విద్యార్థులకు**

**తరగతి గదులే వేదికలు**

**పసునూరి వనజ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్**




తొర్రూర్, ఫిబ్రవరి 21, వాయిస్ టుడే : పట్టణ కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బుధవారం వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రిన్సిపల్ పసునూరి వనజ మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదిగేందుకు తరగతి గదులే వేదికలన్నారు. అంతేకాకుండా చదువుకుంటున్న పాఠశాలకు, పెంచిన తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావలసిన బాధ్యత ప్రతి ఒక్క విద్యార్థిపై ఉందన్నారు. తల్లిదండ్రుల ఉపాధ్యాయుల శ్రమకు, తగిన గుర్తింపునిచ్చినప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకొని సమాజంలో కీలకమైన వ్యక్తులుగా, సమాజ సేవకులుగా పేరు ప్రతిష్టలు తీసుకువస్తారని, ఆదర్శనీయమైన వ్యక్తులుగా , గొప్ప నేతలుగా, సైంటిస్టులుగా చలామనిలోకి వచ్చి పూజ్యనీయ వ్యక్తులుగా కొనియాడ బడతారని అన్నారు. ఏ పనికైనా ప్రణాళిక ముఖ్యమని సెలబస్ ను సబ్జెక్టును విభజించుకుని సాధన చేసినప్పుడే విజయం సాధిస్తారని అన్నారు. విద్యార్థులు బద్ధకాన్ని దరిచేరనీయకుండా పారే నదిలా నిత్య చైతన్య శీలీల విద్యార్థులు ఉండాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే క్రమంలో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొంటున్నారని వారు పడుతున్న కష్టాన్ని పిల్లలు గుర్తించి వారికి అనుగుణంగా నడుచుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు సాంస్కృతిక ప్రదర్శనలు ఉపాధ్యాయులను, అనుచర విద్యార్థినిలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ కోఆర్డినేటర్ శ్రీవిద్య . ఆలూరి జీనత్, కేసర్, కాలేజీ కోఆర్డినేటర్, స్నేహలత, అకాడమిక్ కోఆర్డినేటర్ రోహిణ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏసిపిగా బాధ్యతలు చేపట్టిన కృష్ణయ్యకు సన్మానం

**యువతకు ఆదర్శంగా నిలిచిన అమరుగాని**

**అమరుగాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉచిత పుస్తకాలు పంపిణీ**

**ఏసిపి కృష్ణయ్యకు సన్మానం చేసిన నిరుద్యోగ జేసి రాష్ట్ర కన్వీనర్ బెల్లంకొండ నవీన్ గౌడ్**




కోదాడ /సూర్యాపేట: ఫిబ్రవరి 21( వాయిస్ టుడే ప్రతినిధి) సూర్యాపేట జిల్లా, కోదాడ నియోజకవర్గం, మునగాల మండలంలోని కలకోవ గ్రామానికి చెందిన అమరగాని కృష్ణయ్య హైదరాబాదులోని ఎల్బీనగర్ ఏసీబీగా పదోన్నతి పొందిన సందర్భంగా, నిరుద్యోగ జేసి రాష్ట్ర కన్వీనర్ బెల్లంకొండ నవీన్ గౌడ్ బీసీ సంఘం , గౌడ సంఘం నేతలతో ఎల్బీనగర్లోని ఆయన కార్యాలయంలో కలిసి ఘనంగా సన్మానించి అభినందించారు.... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరగానీ ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగ యువతకు కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా పోటీ పరీక్షల సమయంలో ఉచిత పుస్తకాలు అందించడంతోపాటు నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా గౌడ కులాలకు అమరగాని ఫౌండేషన్ ద్వారా లైసెన్స్ కార్యక్రమాలు చేపట్టారు. సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన వ్యక్తి అంచలంచలుగా ఎదుగుతూ పలువురు యువతకు ఆదర్శంగా నిలిచారు అని అన్నారు.

## గ్రామంలో యువతీ యువకులు క్రమశిక్షణతో చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలి

**– రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు కస్తాల వెంకటేశ్వర్లు**



మునగాల ఫిబ్రవరి 21 (వాయిస్ టుడే) మునగాల మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో బుధవారం ఇటీవల వెలువడిన గురుకుల కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఫలితాలలో రాష్ట్రంలో రెండో ర్యాంక్ సాధించిన జిల్లేపల్లి శోభన్ బాబు ను శాలువా కప్పి, ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల పల్లెలో పేద వ్యవసాయ కుటుంబంలో పుట్టి తల్లిదండ్రులు పడుతున్న కష్టాలను చూసి చలించిపోయి ఎలాగైనా ఉద్యోగం సాధించాలని లక్ష్యంతో పట్టుదల చదివి జూనియర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ గా రాష్ట్రంలో రెండో ర్యాంక్ రావడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తండ్రి వెంకటయ్య, కస్తాల లక్ష్మి డీలర్,మచ్చ యల్లమ్మ,సోమపంగు కళ్యాణి,జీడెమ్మ, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటు నమోదుకు గడువు పెంపు

**అర్హులు ఓటు నమోదు చేసుకోవాలి**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్**

సూర్యాపేట: ఫిబ్రవరి 21(వాయిస్ టుడే ప్రతినిధి) వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎం.ఎల్.సి ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు వచ్చే మార్చి 14 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. బుధవారం ఎం.ఎల్.సి. ఎన్నికల నేపథ్యంలో వివిధ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు ఎస్.పి నాగేశ్వరరావు తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో అర్హులైన పట్టభద్రులు ఇంకా మిగిలి ఉన్న వారు మార్చి 14 వరకు ఓటరుగా నమోదు కావాలని సూచించారు. అదేవిదంగా ఇప్పటివరకు జిల్లాలోని రెవెన్యూ డివిజన్ల వారీగా ఇప్పటివరకు సూర్యాపేటలో 24039, కోదాడ 11167, హుజూర్ నగర్ 12085 మొత్తం 47291 మంది దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. సూర్యాపేటలో 31 కేంద్రాలు, కోదాడ 22, హుజూర్ నగర్ 18 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో 18 సంవత్సరాలు నిండి అర్హట్స్ ఉన్నవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 24 న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురింప బడునని తెలిపారు. ఎం.ఎల్.సి. ఎన్నికల లో పోటీ అభ్యర్థులు ఖర్చు చేసే ధరల పట్టిక (రేట్ కార్డు) పై ఈ సందర్భంగా ఏమైనా సందేశాలు, సూచనలు ఉంటే పార్టీల ప్రతినిధులు అందించాలని అన్నారు. అదేవిదంగా ప్రతి మూడు నెలలకు ఒక్కసారి స్పెషల్ సమ్మరి నిర్వహిస్తాని తెలిపారు. పోలింగ్ కేంద్రాల మార్పు పై పార్టీల నాయకులు చర్చించారు.

తదుపరి జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలకు సబందించి వివిధ అంశాల్లో ఎన్నికల నిర్వహణ సిబ్బందికి ఎన్నికల సంఘం నిబంధనల మేరకు దాదాపు 50 పైగా శిక్షణాలు ఇచ్చామని అలాగే నిర్దేశించిన సమయం నాటికి మరికొన్ని శిక్షణాలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో వివిధ పార్టీల అధ్యక్షులతో పరిచయ కార్యక్రమం చేపట్టాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలుబడిన వెంటనే మోడల్ కోడ్ ఆప్ కాండక్ట్ అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నుండి చకిలం రాజేశ్వరరావు, బి.ఆర్.ఎస్. నుండి కరుణాకర్, బి.జే.పి. అబిడ్, సి.పి.ఎం. కోటా గోపి, బి.ఎస్.పి. స్టాలిన్, వై.ఎస్.ఆర్. నుండి డి. రమేష్ , ఎన్నికల డి.టి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ముల్కలపల్లి-గొల్లగూడెం రోడ్డును పరిశీలించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం ముల్కలపల్లి గ్రామం నుండి గొల్లగూడెం రోడ్డు ను ప్రభుత్వం విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరిశీలించారు. ముల్కలపల్లి నుండి గొల్లగూడెం వరకు ఉన్న లింకు రోడ్డు వెంటనే ప్రారంభించాలని గుత్తే దారుడితో,స్థానిక నాయకులతో,ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా 3.8కిలో మీటర్ల రోడ్డును పరిశీలించి పనులు ప్రారంభించాలని,రోడ్డు పనులు నాణ్యతతో చేపట్టాలని ఆయన తెలిపారు.

# లోక్‌సభ సాధారణ ఎన్నికలలో నోడల్ అధికారుల పాత్ర కీలకం

## జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు




సూర్యాపేట ,ఫిబ్రవరి21 (వాయిస్ టుడే ప్రతినిధి). బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికలకు నియమించబడిన నోడల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నోడల్ అధికారులందరూ వారికి కేటాయించిన విధులను, బాధ్యతలను ఎన్నికల నిబంధన ప్రకారం నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు 18 మంది జిల్లా అధికారులను నోడల్ అధికారులుగా నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా యంసిసి నోడల్ అధికారిగా సతీష్ కుమార్, మాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా జడ్పీ సీఈఓ అప్పారావు, ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్గా జి శ్రీధర్ రెడ్డి, నోడల్ ఆఫీసర్ ఫర్ ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్ జిల్లా రవాణా అధికారి సురేష్ రెడ్డి, నోడల్ ఆఫీసర్ ఫర్ స్వీప్ జిల్లా విద్యాశాఖ అధికారి కే అశోక్, లా అండ్ ఆర్డర్ నోడల్ ఆఫీసర్గా అడిషనల్ ఎస్పీ ఎం నాగేశ్వరరావు, నోడల్ ఆఫీసర్ ఈవీఎం మేనేజ్మెంట్ పి రాములు సివిల్ సప్లై డిఎం, నోడల్ ఆఫీసర్ ఫర్ కమ్యూనికేషన్ ప్లాన్ వెబ్ కాస్టింగ్ కే సురేష్ కుమార్ డిస్ట్రిక్ట్ పంచాయతీరాజ్ ఆఫీసర్, నోడల్ ఆఫీసర్ ఫర్ అబ్జర్వర్స్ ఆర్ లంసా నాయక్ డిస్ట్రిక్ట్ ప్రొఫెషనల్ ఎక్సైజ్ ఆఫీసర్ గా నియమించడం జరిగిందన్నారు. ఎవరికి కేటాయించిన బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్స్, దివ్యంగా ఓటర్లు, హోం ఓటింగ్ విధానం బాగా ప్రచారం నిర్వహించాలన్నారు. ఓటు ప్రాధాన్యత ఓటు హక్కు పై కళాశాలలో ఉన్నత విద్యాసంస్థలలో స్వీప్ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని స్వీట్ నోడల్ ఆఫీసర్ అశోక్ కుమార్కు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, సి-విజిల్, ఫిర్యాదుల స్వీకరణ, పోస్టల్ బ్యాలెట్ అలాగే పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు పలు అంశాలపై నియమింపబడిన నోడల్ అధికారులు వారి విధులు జాగ్రత్తగా నిర్వహించాలన్నారు.

మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఈవీఎంస్,కర్చుల నమోదు వివరాల గురించి విప్పర్ల రమేష్ వివరించారు. పోలింగ్ స్టేషన్లో మౌలిక వసతులు, స్విప్,మాన్ పవర్ పై వెంకటేశ్వర్లు, పోస్టల్ ఓటింగ్, పోలింగ్ మేనేజ్మెంట్,రవాణా పై శ్రీనివాసరావు పిపిటి ద్వారా నోడల్ ఆదికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు ట్రైనింగ్ మేనేజ్మెంట్ న్యూ మోడల్ అధికారి శ్రీధర్ రెడ్డి మాస్టర్ ట్రైనర్లు విప్పర్ల రమేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు,నోడల్అదికారులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి

నర్సంపేట(వాయిస్ టుడే) ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ కిషన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి కొల్లి సుబ్బారెడ్డి కూసుమ చెన్నకేశవులు ఓబిసి నెక్కొండ మండల అధ్యక్షులు మాదాటి శ్రీనివాస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యూత్ ఎన్ఎస్ యుఐ బండి శివ బోడ శ్రీకాంత్ నెక్కొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల మహిపాల్ రెడ్డి రెడ్లవాడ ఎంపిటిసి మాలోత్ రవి అప్పరావుపేట్ మాజీ ఉపసర్పంచ్ ఉడుగుల అశోక్ చెన్నారావుపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ నర్సంపేట టౌన్ ప్రెసిడెంట్ బత్తిని రాజేందర్ నర్సంపేట క్లస్టర్ ఇంచార్జి విజేందర్ రెడ్డి నాయకులు బొడ్డుపల్లి యాదగిరి రమేష్ శ్రీకాంత్ వడ్డే యాకాంబరం నర్సంపేట్ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు భూక్య ప్రవీణ్ రాథోడ్ మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు



## ఘనంగా శ్రీ రామలింగేశ్వర హనుమాన్ దేవాలయ 64వ వార్షికోత్సవ కార్యక్రమం

**–ఆలయ అధ్యక్షులు తూముల వీరస్వామి.**

మునగాల ఫిబ్రవరి 21 (వాయిస్ టుడే )మునగాల మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర హనుమాన్ దేవాలయంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా 72 గంటల పాటు అఖండ హరే రామ నామ సంకీర్తన నిర్వహించబడుతుందని ఆలయ అధ్యక్షులు తూముల వీరస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రోజున హనుమాన్ శోభాయాత్రను నిర్వహించమని, అంతరం బుధవారం రోజున 72 గంటల పాటు నిర్విరామంగా హరే రామ నామ సంకీర్తన నిర్వహించబడుతుందని అన్నారు. దేవాలయం కాకతీయుల కాలంలో నిర్వహించిన దేవాలయాన్ని ఇక్కడ ఉన్న హనుమంతుడు కొలిచిన భక్తులకు కొంగుబంగారంగా కోర్కెలు తీరుస్తూ ఉంటాడని ప్రతి మాఘమాసంలో నిర్వహించే ఈ 72 గంటల పాటు నిరంతర హరే రామ నామ సంకీర్తన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ అధ్యక్షులు తూముల వీరస్వామి కోరారు.

## డిప్యూటీ తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణ



మునగాల ఫిబ్రవరి 21 (వాయిస్ టుడే) మునగాల మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ గా పనిచేస్తున్న హేమలత వేరొక ప్రాంతానికి బదిలీ కావడంతో మఠంపల్లి మండల తాసిల్దార్ కార్యాలయం నందు డిప్యూటీ తాసిల్దారుగా పనిచేస్తున్న బండారు సత్యనారాయణ మునగాల మండల డిప్యూటీ తాసిల్దారుగా బదిలీ కాగా మంగళవారం రోజున సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు.

## రత్నమాల పార్థివ దేహంకు నివాళులర్పించిన సిపిఎం పార్టీ జిల్లా నాయకులు



మునగాల ఫిబ్రవరి 21 (వాయిస్ టుడే) మునగాల మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త సిపిఎం పార్టీ నాయకులు ఎల్వి ప్రసాద్ భార్య రత్నమాల మంగళవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో మరణించడం జరిగింది. రత్నమాల పార్థివ దేహం పై బుధవారం రోజున సిపిఎం పార్టీ కండువా కప్పి నివాళు లర్పించిన సిపిఎం పార్టీ జిల్లా నాయకులు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చెందా చంద్రయ్య, మునగాల కార్యదర్శి గడ్డం వినోద్, కిన్నెర వెంకన్న రైతు సంఘం నాయకులు దేవారం శ్రీనివాసరెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## జి ఎం ఆర్ ఎన్ క్లేవ్ వెంచర్‌ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో జి ఎం ఆర్ ఎన్ క్లేవ్ వెంచర్‌ని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంచర్ యజమాని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.



వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం, 22 ఫిబ్రవరి, 2024



# అక్రమ నిర్మాణాలు....?

**ఇంటికి పరిమిషన్ - నిర్మాణం కమర్షియల్...!**

**పర్మిషన్ రెండింటికీ - నిర్మాణాలన లు మూడు...!**

**కామారెడ్డి జిల్లా కేంద్రంలో అధికారుల చేతివాటం - అక్రమార్కులకు వరం...!**



కామారెడ్డి కమిషనర్ సుజాత

కామారెడ్డి బ్యూరో ఫిబ్రవరి21 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లా కేంద్రంలో అక్రమ నిర్మాణాలు పరంపర భారీగా కొనసాగుతుంది అధికారుల నిర్లక్ష్యంతో అక్రమార్కులకు మూడు పువ్వులు ఆరు కాయలుగా మారింది. మున్సిపల్ అధికారుల చేతివాటం తో జిల్లా కేంద్రంలో అక్రమ నిర్మాణాలను అక్రమార్కులు బాజాప్తగా నిర్మిస్తున్నారు. కామారెడ్డి బస్టాండ్ సమీపంలో యాద కాంప్లెక్స్ ఆవరణలో మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ భవనాలు ఏర్పడడం, రెండు ఇంటి నిర్మాణాల కోసం పర్మిషన్ తీసుకొని, మూడు కమర్షియల్ భవనాలు నిర్మించడం, అధికారుల పనితీరుకు నిదర్శనం...! పూర్తి వివరాల్లోకి వెళితే, మున్సిపల్ నిబంధనలు తుంగలో తొక్కి, రోడ్డును ఆక్రమించి భవనాలు నిర్మాణాలు నిర్మించారు.

పై విషయమై కామారెడ్డి కమిషనర్ సుజాతను వివరణ కోరగా తాను హైదరాబాదులో ఉన్నాను అంటూ సమాధానం ఇచ్చారు.

- కామారెడ్డి టౌన్ ప్లానింగ్ అధికారి గిరిదర్‌ను వివరణ కోరగా తాను భోజనం చేస్తున్నని మళ్ళీ ఫోన్ చేస్తానని సమాధానం దాటవేశారు, పూర్తి సమాచారం కోసం మళ్లీ ఫోన్ చేయగా అందుబాటులోకి రాలేదు, కార్యాలయానికి వెళ్ళగా టిపివో ఛాంబర్ లో అయన అందుబాటులో లెరు.

## మార్చి 8న మహిళలకు ఆటల పోటీలు...



మక్తల్ ఫిబ్రవరి 21 వాయిస్ టుడే ప్రతినిధి: మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం, మహాశివరాత్రి సందర్భంగా వచ్చే నెల మార్చి 8న, మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్లో ఉదయం 10 గంటలకు ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు ఓపెన్ టు హాల్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థాయి ఖో ఖో పోటీలను నిర్వహిస్తున్నట్లు ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు విశ్రాంత పీఈటి బి. గోపాలం బుధవారము విలేకరుల సమావేశంలో తెలిపారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని ఆసక్తిగల మహిళలు, బాలికలు ఓపెన్ టు ఆల్ ఖో ఖో పోటీలలో నారాయణపేట, గద్వాల్, వనపర్తి, నాగర్ కర్నూల్, మహబూబ్నగర్ జిల్లాల లోని మహిళలు గాని బాలికలు గాని కలసి పోటీలలో పాల్గొనవచ్చునని బి.గోపాలం తెలిపారు .ప్రథమ బహుమతి నగదు 10 వేలు, ద్వితీయ బహుమతి నగదు 5 వేల రూపాయల తో పాటు మెమెంటోస్, మెడల్స్ ను అందజేస్తామని బి.గోపాలం తెలిపారు. ఈ ఉమ్మడి జిల్లా స్థాయి ఖో ఖో పోటీలలో పాల్గొన్న అందరికీ బహుమతులు అందజేయబడునని, మధ్యాహ్న భోజన వసతి కలదని, ఉత్తమ మహిళ క్రీడాకారిణులను సన్మానించడం జరుగుతుందని బి. గోపాలం తెలిపారు .ఈ ఖో ఖో పోటీలను ఎన్ ఐ ఎస్ ఖో ఖో కోచ్ బి. రూప, బి .పుష్ప,పిఈటిలు ఎం. రాజేశ్వరి, పి. సౌమ్య, స్వరూప , అమ్రేష్ , ఎన్. రాఘవేందర్ ,రమేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని బి.గోపాలం తెలిపారు.



## పదవి బాధ్యతలు చేపట్టిన నూతన యస్ఐ

### యస్ఐని సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

ధర్మపురి : ఫిబ్రవరి 21 (వాయిస్ టుడే) జగిత్యాల జిల్లాలోని ధర్మపురి పట్టణ కేంద్రంలో గల స్థానిక సర్కిల్ పోలీస్ స్టేషన్ యందు యస్ఐ - వన్ గా విధులు నిర్వహిస్తున్న పసుల దాత్తద్రి ఇటీవల కాలంలో జరిగిన బదిలీ లలో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో గల స్థానిక జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ నకు యస్ఐ - వన్ గా బదిలీ పై వెళ్లగా.. ఆయన స్థానంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గల స్థానిక నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గల స్థానిక రెంజల్ పోలీస్ స్టేషన్ నందు యస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఫీ ఉదయ్ కుమార్ బదిలీ పైన వచ్చి ధర్మపురి యస్ఐ - వన్ గా ఇటీవల కాలంలో విధులలో చేరి పదవి బాధ్యతలు చేపట్టగా.. బుధవారం రోజు సాయంత్రం వేళలో వారిని జగిత్యాల జిల్లాలోని ధర్మపురి మండలం లోని నేరెళ్ల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు రాజరాపు రాజేషం వారిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి వారిని ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో వారితో పాటు, కాంగ్రెస్ పార్టీ గోవిందు పల్లె గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి రాజరాపు సత్యనారాయణ లతో పాటు, యూత్ కాంగ్రెస్ గోవిందు పల్లె గ్రామ శాఖ అధ్యక్షుడు దుంపేట నాగేష్, నేరెళ్ల గ్రామ యల్ఐసీ సీనియర్ ఏజెంట్ మామిడిపల్లి గోపాల్, ఎట్టెం మధుకర్ లతో పాటు, నేరెళ్ల గోవిందు పల్లె ఉమ్మడి గ్రామాలకు చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానిక యువత, పాల్గొన్నారు.

# మానవ జీవితం చాలా విలువైనది

### జీవితం ఉన్నన్ని రోజులు భగవంతుని నామస్మరణ చేయండి...

### పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవదూత మహారాజ్

వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 21: సంగారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలం అంతపూర్ గ్రామంలో ఆకాండ హరినామా సప్తహ కార్యక్రమంలో భాగంగా పూజ్యశ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్ (మల్లయ్య గిరి & దేగల్ మడి ఆశ్రమ పితాధిపతి) గ్రామం చిల్లపల్లి, కుప్పనగర్ మండలం ఝరాసంగం జిల్లా సంగారెడ్డి ప్రవచన కార్యక్రమంలో మాట్లాడుతూ...మానవ జీవితం చాలా విలువైనది. ఆ విలువైన జీవితాన్ని సమయాన్ని వృధా చేయకు. మనలో ఉన్న మంచిని ఏ విధంగా ఐనా సరే పది మందికి పంచు అలాగే.. ఈ పండువోలె బయటపడుతుంటాయి.




### మేడిపండు చూడు మేలిమైయుండు

పొట్ట విప్పి చూడు పురుగులుండు.....అలాగే మనలో ఉన్న వారి యొక్క దుర్గుణలను సమయం వచ్చినప్పుడు బయటపడుతుంది. సాదు సత్పురుషుల సేవ చేసుకోవాలి, ఆస్తి అంతస్తులు ఎన్ని ఉన్నా కానీ మనసు సమాధానం ఉండాలి,అప్పుడు శాంతి సమాధానం అనిపిస్తుంది. మనసు సమాధానం కావాలంటే ఏం చేయాలి, మనకు నచ్చిన సాధు సత్పురుషులు గురువులు దగ్గర కూర్చుంటే మనకు శాంతి అనిపిస్తుంది. వాళ్ళ మాట మన చెవిలో పడితే శాంతి అనిపిస్తుంది.జీవితంలో ఎన్ని సంపాదించిన మనతో పాటు ఏవి రావు పేరు ఒక్కటే వస్తుంది మంచి పేరు నలుగురికి దానం చేసే గుణం కలిగి ఉండాలి. గురువుకు గౌరవం ఇవ్వాలి తల్లిదండ్రుల తరువాత మనకు మొదట గురువే ప్రత్యేక్ష దైవ స్వరూపం. నీకన్నా తల్లితండ్రుల రుణం ఏం ఇచ్చి తీర్చుకోగలం కనీసం తల్లిదండ్రులకు అన్నం పెట్టాలి వాళ్లు మనకు జన్మనిచ్చిన తల్లితండ్రులు మనం ఏం ఇచ్చి రుణం తీర్చుకోగలం ఆకలిసినప్పుడు ఇంత అన్నం పెడితే అదే గొప్పగా భవిస్తారు.మన మైండ్ కంట్రోల్ లో ఉండాలి అంటే భోజనం కంట్రోల్ చేసుకోవాలి భోజనం కంట్రోల్ చేసుకోవటం వల్ల ఎలాంటి రోగాలు రావు,మనసు శాంతి ఉండాలంటే ధ్యానం తో సాదించావచ్చు అని అన్నారు.అనంతరం భక్తులందరికి అన్నదానం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంతపూర్ పరిసరాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనటం జరిగింది.



## నూతన పార్వతీ పరమేశ్వర స్వామి దేవాలయ పూజ మహోత్సవం


### రెండవ రోజు దేవతల ఆహ్వానం, హోమము, ధాన్యది వాసం

మక్తల్ ఫిబ్రవరి 21 వాయిస్ టుడే ప్రతినిధి: నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మక్తల్ మున్సిపాలిటీ దండు గ్రామంలో పార్వతీ పరమేశ్వర స్వామి దేవాలయం ప్రతిష్టాపన రెండో రోజు కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు 9 గంటలకు దేవతల ఆహ్వాన పూజా కార్యక్రమం హోమము మరియు నది జలాలతో విగ్రహాలకు అభిషేకము దాన్య దివాసము శాంతి మంత్రము మొదలగు కార్యక్రమాలు విద్వాన్ కే రాఘవేంద్ర చార్య, శ్యాంసుందర్ జోషి, వంశీకృష్ణ జోషి,కార్తీక్ జోషి,శ్రావణ్, వెంకటేశ్,వేదామూర్తి,శేషగిరి చారి వేద పండితులచే నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో 12 జంటలు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మధుసూదన్ రెడ్డి,వెంకటేష్, శాంతిరెడ్డి, రాము, రఘు,అశోక్,నాగరాజ్,రాం రెడ్డి, సూరి, నాగిరెడ్డి,బసంత్ పుర ప్రముఖులు, గ్రామ పెద్దలు, మహిళలు,యువకులు, శివ స్వాములు అధిక సంఖ్యలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో ముగ్గురు నిందితులకు జైలు శిక్ష, జరిమానా

(వాయిస్ టుడే చింతలపాలెం మండల్ రిపోర్టర్) ఫిబ్రవరి 21 -2024. సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం దొండపాడు గ్రామానికి చెందిన హత్యాయత్నం కేసులో ముగ్గురు నిందితులకు జైలు శిక్ష జరిమానా విధించటం జరిగింది వివరాల్లోకి వెళితే. దొండపాడు గ్రామానికి చెందిన మురిడి రామిరెడ్డి అదే గ్రామానికి చెందిన గోపిరెడ్డి నాగకృష్ణారెడ్డి కుటుంబాల మధ్య పాత గొడవలు ఉండటం కారణం వలన వాటిని దృష్టిలో పెట్టుకుని 2017 ఏప్రిల్ 28 రాత్రి 10 గంటల సమయంలో రామిరెడ్డి తమ్ముడైన సుబ్బారెడ్డి తన షాపును మూసివేసి ఇంటికి వెళ్తున్న సమయంలో గోపిరెడ్డి నాగ కృష్ణారెడ్డి ఓబుల్ రెడ్డి పిల్లి వెంకట్ రెడ్డి ఈ ఇరువురు కలిసి మరణాయుధాలతో దాడి చేసి అతనిపై అత్యాయత్నానికి పాల్పడి.తీవ్రంగా గాయపరిచారు సుబ్బారెడ్డిని చికిత్స నిమిత్తం హాస్పిటల్ తరలించి అన్న రామిరెడ్డి చింతలపాలెం మండలంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడం జరిగింది అప్పటి ఏఎస్ఐ నర్సిరెడ్డి నిందితులపై కేసు నమోదు చేశారు అప్పటి ఎస్సై పరమేష్ దర్యాప్తు చేసి నిందితులపై చార్జి సీటు దాఖలు చేశారు .పూర్తి విచారణ అనంతరం నిందితులపై నేర నిరూపణ కావడంతో హుజుర్నగర్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి జిట్టా శ్యాం కుమార్ నేతృత్వంలో ఒక్కొక్కరికి మూడు సంవత్సరాల జైలు శిక్ష ఐదువేల జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు చెప్పటం జరిగింది.

## విద్యార్థినీ విద్యార్థుల ఉన్నత అభివృద్ధికి కృషి చేస్తున్న దమ్మన్నపేట ఆదర్శ పాఠశాల అధ్యాపక బృందానికి అభినందనలు



గంభీరావుపేట ఫిబ్రవరి 21 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కాలేజి లో జరిగిన పదకొండవ వార్షోత్సవానికి ప్రిన్సిపల్ రమేష్ ఆధ్వర్యంలో జరిగాయి. కొద్దరోజుల్లోనే పాఠశాల, కళాశాలల విద్యార్తుల పరీక్షలు రాయబోతున్నారని కష్టపడి చదివి మంచి జి పి ఎ ద్వారా బాసర లోని ట్రిపుల్ ఐ టి లో సీట్లు సంపాదించే ఉద్దేశ్యంతో చదవాలని కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పద్మావతి. బాల ఎల్లయ్య, చంటి గంగారం, మనోహర్ రెడ్డి. వర్జు నాయక్ విద్యార్తిని విద్యార్థులకు తెలిపారు. దమ్మన్నపేట ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో చదివిన విద్యార్థిని విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణులవుతున్నారని,ఈ సంవత్సరం పీఎం శ్రీ కి ఎంపిక కావడం చాలా సంతోషకరమని విద్యార్థుల ఉన్నత అభివృద్ధికి కృషి చేస్తున్న అధ్యాపక బృందాన్ని ఈ సందర్భంగా అభినందించారు. రాబోయే పదవ తరగతి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి మండలానికి జిల్లాకు పేరు వచ్చేలా కృషి చేయాలని ముఖ్య అతిథులు అన్నారు. అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చిట్టెంపల్లి నరసింహారాజు, బంక చంటిబాబు, పావని, సుమలత, సంగీత, మహాలక్ష్మి రేణుక ,పద్మావతి, జగదీశ్వర్ ,సురేందర్ మారుతి విద్యార్థినీ విద్యార్థులు కస్తూరి సాయి తేజ, ఎర్ర శ్రీ రాజ్, అజయ్ జస్వంత్ విశ్వేశ్వర యశ్వంత్ విగ్నేశ్వర్ సాయికుమార్, బోయన్నగారి షైనవి, అక్షయ శ్రావ్య స్పందన తన్విక శ్రీనిత వైష్ణవి,రేఖ,శృతి భవిత, ఇందు తదితరులు పాల్గొన్నారు.

## మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మదన్‌పల్లిలో పేకాట స్థావారంపై టాస్క్ ఫోర్స్ దాడులు



సీఐ అజయ్ బాబు ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ సిబ్బంది పేకాట స్థానంపై దాడి చేశారు. 8మంది పేకాట రాయుల్లు, 8270-/ అమౌంట్, 9 సెల్ ఫోన్స్, 13 బైకులు మరియు 5 మంది పేకాట రాయులు పరారి తదుపరి చర్య నిమిత్తం SHO మాక్లూర్ SI అప్పగించడం జరిగింది.

# ఇంటర్ పరీక్షలు నిర్వహణకు సర్వం సిద్ధం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి21: బుధవారం ఐడిఓసి కార్యాలయంలో మినీ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల విద్యా, రెవిన్యూ, పోలీస్, వైద్య, పంచాయతీ, మున్సిపల్, విద్యుత్, పోస్టల్, ఆర్టీసి అధికారులతో సమావేశం నిర్వహించారు. పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీ నుండి మార్చి 19వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగనున్నాయని చెప్పారు. మొదటి సంవత్సరం 10200 మంది, 2వ సంవత్సరం 9277 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు చెప్పారు. పరీక్షలు నిర్వహణకు 36 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని పరిక్ష కేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. 16 పోలీస్ స్టేషన్స్ లో ప్రశ్న పత్రాలను బద్రపరచనున్నట్లు చెప్పారు. 36 మంది ఛీఫ్ సూపరిన్టెండ్లు, 36 మంది శాఖాపరమైన అధికారులు, 13 మంది అదనపు పర్యవేక్షకులు విధులు నిర్వహించనున్నట్లు చెప్పారు. మూడు సిట్టింగ్ స్క్వాడ్స్, ఐదు కస్టోడియన్స్ నియమిస్తున్నట్లు చెప్పారు. 550 మంది ఇన్విజిలేటర్లుకు విధులు కేటాయించినట్లు చెప్పారు. విధులు కేటాయించిన సిబ్బందికి డ్యూటీ జారీ చేసినట్లు ఆమె తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని చెప్పారు. సమీపంలోని జిరాక్సు కేంద్రాలను మూసివేయించాలని చెప్పారు. పరీక్షా కేంద్రాల్లో చేయాల్సిన ఏర్పాట్లుపై చెక్ లిస్టు తయారు చేయాలని చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో అత్యవసర వైద్య కేంద్రం



ఏర్పాటుతో పాటు తగినన్ని మందులను, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో అత్యవసర వైద్యసేవలకు వార్డులను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. పంచాయతీ, మున్సిపల్ అధికారులు పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశు భ్రంగా ఉంచాలని చెప్పారు. సురక్షిత చల్లటి మంచినీరు సరఫరా చేయాలని చెప్పారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. మారుమూల ప్రాంతాల విద్యార్థులు సకాలలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా అదనపు బస్సులను ఏర్పాటు చేయాలని, ఇతర డిపోల నుండి బస్సులు నడిపేందుకు ఆయా డిపో మేనేజర్లుకు లేఖలు వ్రాయాలని చెప్పారు. విద్యార్థులు బయాందోళనలకు గురికాకుండా, ధైర్యంగా పరీక్షలు వ్రాసేందుకు మోటివేషన్ తరగతులు నిర్వహించాలని చెప్పారు. పరీక్షలు నిర్వహణలో ఎలాంటి సంఘటనలకు తావు ఇవ్వొద్దని చెప్పారు. పరీక్షలకు కొద్దిరోజుల సమయం ఉన్నందున సబ్జెక్టుల్లో వెనుకంజలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని చెప్పారు. నూరుశాతం ఫలితాలు సాధించు విధంగా కృషి చేయాలని చెప్పారు. పరీక్షలు నిర్వహణలో విధులు కేటాయించిన సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహణకు షెడ్యూలు తయారు చేయాలని ఆర్ ఐఓ సులోచనారాణికి సూచించారు. పాసులు లేని వ్యక్తులను ఎట్టిపరిస్థిల్లో కేంద్రాల్లోకి అనుమతించొద్దని చెప్పారు. విద్యార్థులు కానీ, విధులు నిర్వహించే సిబ్బంది కానీ పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలాక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లడానికి అనుమతి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. నిశిత పరిశీలన తదుపరి పరీక్షా కేంద్రంలోకి అనుమతించాలని చెప్పారు. విద్యార్థినీ విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడర ని నిబంధన అమలులో ఉంటుందని ఆమె తెలిపారు.

విద్యార్థులు పరీక్షల గురించిన సందేహాలు నివృత్తి కొరకు హెల్ప్ లైన్ నెంబర్ను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేశామని విద్యార్థులు ఈ హెల్ప్ లైన్ నెంబర్ ను సంప్రదించి పరీక్షల పట్ల ఉన్న సందేహాలు నివృత్తి చేసుకోగలరని ఆమె తెలిపారు.
బి. బిక్షం, జూనియర్ అసిస్టెంట్ - 9704661714
ఇ. శివకుమార్ జూనియర్ అసిస్టెంట్ 9346913069

ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచనారాణి, డిఆర్ఓ రవీంద్రనాథ్, డి ఎల్ పి ఓ రాజీవ్ కుమార్ , జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష, డీఈఓ వెంకటేశ్వరా చారి, విద్యుత్ శాఖ అధికారులు వెంకటరత్నం, ప్రభాకర్ రావు, కొత్తగూడెం అడిషనల్ ఎస్పీ విజయబాబు మున్సిపల్ కమిషనర్ కొత్తగూడెంశేషు, మున్సిపల్ కమిషనర్ పాల్వంచ కే మురళి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో 485 పోస్టులకు నోటిఫికేషన్లు వేయండి

**ఈ ఏడాది వెయ్యి మందికి సింగరేణిలో కారుణ్య నియామకాలు**

**కొత్తగూడెంలో 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ప్రారంభానికి సిద్ధం చేయండి**

**థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా చూడాలి**

**ఈ నెల 26న కొత్త గూడెంలో సోలార్ ప్లాంట్‌ను ప్రారంభించనున్న భట్టి విక్రమార్క**

**సింగరేణి సీ.ఎండీ ఎన్.బలరామ్‌కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు**

**సింగరేణి అభివృద్ధి, సంక్షేమ కార్యాక్రమాలపై ఉప ముఖ్యమంత్రి భట్టి సమీక్ష**



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి21) సింగరేణి కాలరీస్ లో ఖాళీగా ఉన్న 317 డైరెక్ట్ రిక్రూట్మెంట్ పోస్టులను, అలాగే 168 ఇంటర్నల్ రిక్రూట్మెంట్ పోస్టులను తక్షణమే భర్తీ చేసేందుకు వీలుగా నోటిఫికేషన్లు సిద్ధం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి ఛైర్మన్ అండ్ ఎం.డీ బలరామ్ నాయక్ ను ఆదేశించారు. సింగరేణి లో కారుణ్య నియామక ప్రక్రియను వేగంగా చేపట్టాలని, ఈ ఏడాదిలో కనీసం వెయ్యి మంది వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలపై బుధవారం సచివాలయంలో సింగర్‌రేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, డైరెక్టర్(పర్సనల్) ఎన్.వి.కె.శ్రీనివాస్, ఇతర అధికారులతో డిప్యూటి సీఎం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటి సీఎం మాట్లాడుతూ ఉద్యోగాల నియామక ప్రక్రియ చాలా పారదర్శకంగా ఉండాలన్నారు. పరీక్షల్లో ఏలాంటి అవకతవకలు జరిగినా ఉపేక్షించేది లేదన్నారు. నోటిఫికేషన్ల ప్రక్రియ పకడ్బందీగా ఉండాలని సూచించారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సింగరేణి ఉద్యోగ మేళలో ఇచ్చిన హామీ మేరకు వారసుల వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచే విషయంలో వీలైనంత త్వరగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని చెప్పారు. సింగరేణి కార్మికుల కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తో ఏలాంటి ప్రీమియం చెల్లించనవసరం లేకుండా చేసుకున్న రూ.కోటి ప్రమాద బీమా అవగాహన ఒప్పందం పురోగతి గురించి ఆరా తీశారు. ప్రమాదభరితమైన బొగ్గు రంగంలో పనిచేస్తున్న 43 వేల మంది ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా అందించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత ను కల్పించిన వారమవుతామని తెలిపారు. ఇప్పటి వరకు కోల్ ఇండియాలోనూ ఇలాంటి ఒప్పందం లేదని, త్వరలో మిగిలిన బ్యాంకులతోనూ ఈ ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని సీ.ఎండి బలరామ్ ఉప ముఖ్యమంత్రికి వివరించారు. కోటి ప్రమాద బీమాపై కార్మికులకు అవగాహన కల్పించాలని డిప్యూటి సీఎం సూచించారు. సింగరేణి ఆధ్వర్యంలో కొత్తగూడెంలో నిర్మించిన 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ను ఈ నెల 26వ తేదీన ఆవిష్కరణకు ఏర్పాట్లు చేయాలని డిప్యూటి సీఎం సింగరేణి అధికారులను ఆదేశించారు. సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టిన మిగిలిన సోలార్ ప్లాంట్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. సింగరేణి ఉద్యోగులు, అధికారుల సౌకర్యార్థం హైదరాబాద్ లో నిర్మించతలపెట్టిన అతిథి గృహం భూమి పూజ కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరై శంకుస్థాపన చేస్తామన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం సహకారం అందించేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇదే కాకుండా గోదావరిఖని, మంచిర్యాల కార్మికులకు సురక్షిత మంచినీరు అందించేందుకు వీలుగా చేపట్టిన ర్యాపిడ్ గ్యావిటీ ఫిల్టర్లను ప్రారంభించడానికి సిద్ధం చేయాలన్నారు. ఈ వేసవిలో విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తి, రవాణాలపై రోజువారీ సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా చూడాలన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు సింగరేణిలో ఖాళీగా ఉన్న 317 డైరెక్ట్, 168 ఇంటర్నల్ పోస్టులకు గురువారం నోటిఫికేషన్ల ను జారీ చేస్తున్నామని ఆసంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ వెల్లడించారు. డిప్యూటీ సీఎంతో భేటీ అనంతరం హైదరాబాద్ సింగరేణి భవన్ లో డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. వారసుల వయో పరిమితిని 40 ఏళ్లకు పెంచే ప్రతిపాదనలపై అన్ని చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ (పర్సనల్) ఎన్.వి.కె.శ్రీనివాస్ ను ఆదేశించారు. కొత్తగూడెం సోలార్ ప్లాంట్ ప్రారంభం పనులను, అలాగే హైదరాబాద్ అతిథి గృహం భూమి పూజ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.

## 'పాలమూరు-రంగారెడ్డి'ని పండబెడతరా?

**కొడంగల్, నారాయణ్‌పేటకు ఇదే ప్రాజెక్టు కరెక్ట్**

**తక్కువ ఖర్చు, సమయంలోనే సాగునీరు ఇవ్వొచ్చు**

**భేషజాలకు పోయి జూరాల ఎత్తిపోతలకు ఆమోదం**

**కేసీఆర్‌కు పేరొస్తుందనే కాంగ్రెస్ చెడగొట్టే పని**

**మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ధ్వజం**



హైదరాబాద్, ఫిబ్రవరి 21: తొంబై శాతం పనులు పూర్తయిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పండబెడతారా? అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అనుమానం వ్యక్తంచేశారు. కొడంగల్, నారాయణ్‌పేట ప్రాంతాలకు ఈ ప్రాజెక్టు గ్రావిటీ ద్వారా తక్కువ ఖర్చు, తక్కువ సమయంలో సాగునీటిని అందించవచ్చని తెలిపారు. దానిని కాదని తక్కు వ నీటి లభ్యత, ఎక్కువ ఖర్చు, ఎక్కువ సమయం తీసుకునే జూరాల ఎత్తిపోతల పథకంతో నీటిని అందించాలనే నిర్ణయం పై పునరాలోచించాని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఛైర్మన్ ఏ వెంకటేశ్వరరెడ్డితో కలిసి బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. జూరాల సామర్థ్యం కేవలం 6.50 టీఎంసీలేనని, కేవలం 40 రోజులు మాత్రమే వరద ఉంటుందనే విషయాన్ని గుర్తించాలని సూచించారు. కేసీఆర్‌కు ఎక్కడ పేరొస్తుందనే భేషజాలకు పోతు న్నారని విమర్శించారు. పునరాలోచించి జూరాల నుంచి ఎత్తిపోసే నిర్ణయపై పునరాలోచన చేయాలని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి హితవు పలికారు.

## బీజేపీతో పొత్తు పెట్టుకొనే గతి పట్టలేదు

**మతఛాందసవాద పార్టీతో మాకేంటి పని?**

**అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి వచ్చింది కేవలం 18 శాతం ఓట్లే**

**బీఆర్ఎస్ పార్టీని విమర్శించేందుకు సిగ్గుండాలి**

**కాంగ్రెస్‌కు గ్యారెంటీలు అమలు చేసే దమ్ముందా?**

**మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 21: బీజేపీతో పొత్తు పెట్టుకునే గతి తమకు పట్టలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మతఛాందసవాద పార్టీతో కలిసి నడవాల్సిన అవసరం తమకు లేదని స్పష్టం చేశారు. బుధవారం ఆయన జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌లో మీడియాతో మాట్లాడారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 37 శాతం ఓట్లు సా ధించి 39 సీట్లు గెలిచామని, 18 శాతం ఓట్ల తో 8 సీట్లు సాధించిన బీజేపీతో తమకు పొత్తు అవసరం లేదని కుండబద్దలు కొట్టారు. 4 వేల ఓట్లు రాని బీజేపీ వారు లక్ష ఓట్ల మెజార్టీ తెచ్చుకున్న బీఆర్ఎస్‌ను విమర్శించేందుకు సిగ్గుండాలని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో బీజేపీ లేదని, తెలంగాణ కొరకు రాజీనామా చేయనివారు, ప్రజలకోసం జైలుకు పోనివారు, పోరాడని బీజేపీ నేతలు ఏ మో హం పెట్టుకొని విమర్శిస్తున్నారని ప్రశ్నించా రు. ఈ పదేండ్లలో ఎన్ని నిధులు తెచ్చారు? ఎన్ని ప్రాజెక్టులు తెచ్చారు? ఎన్ని వర్సిటీలు తె చ్చారు? ఎన్ని ప్రాజెక్టులకు జాతీయ హెూదా తెచ్చారో? కిషన్‌రెడ్డి, బండి సంజయ్ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు స్టీల్ ఫ్యాక్టరీ తెచ్చారా? కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ తెచ్చారా? తెలంగాణలో ఏం ఒరగబెట్టారని రథయాత్రలు చేస్తున్నారు? అని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే పోటీ ఉంటుందని స్పష్టం చేశారు.

# దుబాయ్ జైలు నుంచి 18 ఏళ్లకు విముక్తి

## స్వగ్రామానికి చేరిన రాజన్న సిరిసిల్ల జిల్లా వాసులు



సిరిసిల్ల క్రైం, ఫిబ్రవరి 21: ఓ హత్య కేసులో దుబాయ్‌లో 18 ఏళ్లు జైలు శిక్ష అనుభవించిన ఇద్దరు ప్రవాస కార్మికులు ఎట్టకేలకు సొంతగడ్డపై అడుగుపెట్టారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పెద్దూరుకు చెందిన శివరాత్రి మల్లేశం(52), శివరాత్రి రవి(42) అనే సోదరులు బుధవారం స్వగ్రామానికి చేరుకున్నారు. దుబాయ్ నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న వారు శంషాబాద్ విమానాశ్రయంలో కుటుంబసభ్యులను చూసి భావోద్వేగానికి గురయ్యారు. నిజానికి, 2006 నాటి హత్య కేసులో రాష్ట్రానికి చెందిన ఐదుగురు దుబాయ్‌లో జైలు పాలయ్యారు. అనేక ప్రయత్నాల తర్వాత అక్కడి ప్రభుత్వం క్షమాభిక్ష ప్రసాదించగా మల్లేశం, రవి సహా నలుగురు ఇప్పటికే స్వదేశానికి రాగా మరొకరు వచ్చే నెలలో విడుదల కానున్నారు.

### మాజీ మంత్రి కేటీఆర్ చొరవతో విముక్తి

నేపాల్‌కు చెందిన బహదూర్‌సింగ్ అనే వాచ్‌మన్ 2006లో దుబాయ్‌లో హత్యకు గురయ్యాడు. ఈ కేసులో రాజన్న సిరిసిల్ల జిల్లా పెద్దూరుకు చెందిన మల్లేశం, రవి, కోనరావుపేటకు చెందిన దండుగుల లక్ష్మణ్ (48), చందుర్తికి చెందిన నాంపల్లి వెంకటి (43), జగిత్యాల జిల్లా మల్యాల మండలం మానాలకు చెందిన శివరాత్రి హన్మంతు (51) అరెస్టు అవ్వగా కోర్టు ఒక్కొక్కరికి పదేళ్ల జైలు శిక్ష వేసింది. దీనిపై అప్పీలుకు వెళ్లగా శిక్షను 25 ఏళ్లకు పొడిగించింది. దుబాయ్ చట్టాల ప్రకారం బాధిత కుటుంబానికి పరిహారం చెల్లిస్తే క్షమాభిక్ష దొరికే అవకాశం ఉండేది. దీంతో ప్రవాస కార్మికుల కుటుంబసభ్యులు 2012లో మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించారు. తమ కిడ్నీలు అమ్మి బాధిత కుటుంబానికి పరిహారం చెల్లిస్తామని దరఖాస్తు చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కేటీఆర్ ప్రవాస కార్మికుల విడుదలకు చొరవ తీసుకున్నారు. వారి కోసం దాదాపు రూ.30 లక్షలు సాయం చేశారు. 2011లో నేపాల్ వెళ్లిన కేటీఆర్ హత్యకు గురైన నేపాల్ వాసి భార్యకు రూ.15 లక్షలు చెల్లించి క్షమాభిక్ష పత్రం తీసుకుని న్యాయస్థానానికి సమర్పించారు. కానీ కోర్టు క్షమాభిక్షకు నిరాకరించింది. దాంతో అప్పటి విదేశీ వ్యవహారాల మంత్రి సుష్మా స్వరాజ్‌తో చర్చించిన కేటీఆర్ 2017లో దుబాయ్ వెళ్లి అక్కడి భారత రాయబార కార్యాలయం అధికారులతో సంప్రదింపులు జరిపారు. అనంతరం న్యాయ సహాయం కోసం కేటీఆర్ మరో రూ.15 లక్షలు వెచ్చించడంతో ప్రయత్నం ఫలించి కోర్టు క్షమాభిక్ష ప్రసాదించింది. ఐదుగురిలో నలుగురు ఇప్పటికే స్వదేశానికి రాగా నాంపల్లి వెంకటి విడుదల సాంకేతిక కారణాలతో ఆలస్యం అవుతోంది.

### కేటీఆర్‌ను ఎప్పటికీ మరువం

ఉపాధి కోసం 2005 జూలై 7న దుబాయ్ వెళ్లాం. 2006 జనవరిలో ఓ రోజు పాకిస్థాన్ వాళ్లకు నేపాలీ వాచ్‌మన్‌కు గొడవ జరగగా నేపాల్ వ్యక్తి మరణించాడు. ఘటనాస్థలిలో ఉన్నామనే కారణంతో మాతోపాటు 10 మందిని అరెస్టు చేసి జైలుకు పంపారు. 2019 జూలై 30న శ్రీనివాస్(మల్లేశం కొడుకు) దుబాయ్ జైలుకి వచ్చి కలిశాడు. మమ్మల్ని విడిపించేందుకు కేటీఆర్ చేస్తున్న ప్రయత్నాలు చెప్పాడు. 2023 సెప్టెంబరు 4న కేటీఆర్ మమ్మల్ని కలిసి భరోసా ఇచ్చారు. చివరికి దుబాయ్ కోర్టు క్షమాభిక్ష ప్రసాదించింది. మా విడుదలకు కృషి చేసిన కేటీఆర్‌ను మేము బతికున్నంత కాలం గుర్తుంచుకుంటాం. **– మల్లేశం, రవి**




## దుందుభి వాగు ఇసుక రవాణా వెంటనే రద్దు చేయాలి

**అయ్యవారిపల్లి గ్రామస్తులు డిమాండ్**

వాయిస్ టుడే మెహబూబ్ నగర్ జిల్లా (ఫిబ్రవరి 21) జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్ మండల పరిధిలో ఉన్న దుందిబి వాగులో అక్రమ ఇసుక రవాణా నిరంతరం కొనసాగుతున్న దిశలో స్థానిక గ్రామస్తులు మండల అధికారులు ఇసుక అక్రమాలపై ఇచ్చినా అనుమతులు రద్దు చేయాలని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఈ సందర్భంగా గ్రామస్తులు మన ఊరు మన ఇసుక రవాణా కార్యక్రమాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేసి రైతులను ఆదుకోవాలని భారీ ఎత్తున రైతులు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మిడ్జిల్ మండల్ ఇసుక రవాణా రద్దు కోసం రైతులకు మద్దతుగా ఎంపీపీ సుదర్శన్ , కొత్తూరు సర్పంచి ప్రతాపరెడ్డి, వాద్యల సర్పంచి శ్రీనివాసులు, వేముల భీమరాజు, జగన్ కృష్ణ, వివిధ గ్రామాల రైతాంగం భారీ ర్యాలీని నిర్వహించారు, మరియు ఈ ఇసుక రవాణా వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని తీసుకొని రైతులు డిమాండ్ చేస్తున్నారు , ఇసుక రవాణాపై బడా నాయకుల హస్తం ఉందని పలు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు



## కంగ్టిలో ఏపీజీవీబీ కొత్త భవనంలో సేవలు ప్రారంభం

కంగ్టి వాయిస్ టుడే ఫిబ్రవరి 21: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు బ్రాంచ్ కార్యాలయం నూతన భవనంలో సేవలను బుధవారం ఏపీజీవీబీ ఆర్ఎం ఎస్ యల్ యన్ ప్రసాద్, అడ్మిన్ సుబ్బారావు, దిలీప్, స్థానిక బ్రాంచ్ మేనేజర్ శ్యామ్ బి రావత్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరుకుగా ఉన్న పాత భవనాన్ని, విస్తరించి అన్ని వసతులతో, కార్యాలయం పునరుద్ధరించినట్లు చెప్పారు. ఇందులో బ్యాంకు అధికారులు రమేష్ రెడ్డి, నరేష్, భూమయ్య, పవన్, సిద్ధారెడ్డి ఉన్నారు.

## గంజాయి తరలిస్తున్న నిందితుడిని అరెస్ట్



(వాయిస్ టుడే చింతలపాలెం మేళ్లచెరువు మండల్ రిపోర్టర్) (ఫిబ్రవరి-21-2024) సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలంలో రేవూరు రోడ్డు వెళ్లే రోడ్డు నందు వాహనాలు తనిఖీ చేస్తున్న సందర్భంలో బజాజ్ పల్సర్ బైక్ పైన గంజాయి అమ్ముటకు వెళ్తున్న నిందితుని అరెస్టు వివరాల్లోకి వెళితే నేరస్థుడు శాంతినగర్ జగ్గయ్యపేట ఎన్టీఆర్ జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వాడిగా గుర్తించారు అతనిని విచారించగా అతని పేరు బొజ్జ గాని రోహిత్ తండ్రి శ్రీనివాస్ వయస్సు 24 సంవత్సరాలు కులం ఎరుకుల వృత్తి ప్రైవేటు ఉద్యోగం. ఈరోజు 21 -2- 2024. ఉదయం సుమారు 7 గంటల సమయంలో మేళ్లచెరువు గ్రామంలో ఎస్సై వారి సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేయుచుండగా రేవూరు నుండి మేళ్లచెరువు వైపు తన యొక్క బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్ . నెంబర్ టి ఎస్ 15 ఎఫ్ఎం 7368 ఆ వ్యక్తి పోలీసు వారిని చూసి తడబడుతూ అనుమానాస్పదంగా వస్తున్న వస్తు పోలీస్ వారిని చూసి పారిపోతుండగా పోలీసులు వెంబడించి పట్టుకున్నారు అతన్ని విచారించగా గంజాయి అని తేలింది అతను చెప్పిన వివరాల ప్రకారం జగ్గయ్యపేట నుండి వస్తున్నట్టు నేలచెరువులోని సాయి కృష్ణకు గంజాయి ఇవ్వటానికి వస్తున్నట్లుగా చెప్పటం జరిగింది అరెస్టు చేసి కేసు నమోదు చేశారు కేసు వివరాలు.1. సి ఆర్.27/2024 యూ/ఎస్.20 . (బి)(2) (ఎ) ఆఫ్ ఎన్ డి పి ఎస్. ఏ సి టి. మేళ్లచెరువు పిఎస్. స్వాధీన పరుచుకున్న గంజాయి విలువ 1200 రూపాయలు ఉంటుందని అన్నారు. ఈ కేసు చేదించిన కోదాడ డి.ఎస్.పి ఎం శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి నేలచెరువు ఎస్ఐపి పరమేష్ హెడ్ కానిస్టేబుల్ పీసి సన్నాయి గోపయ్య లను యస్ పి అభినందించారు.

## వైఎస్‌ను హత్య చేసింది ఎవరో నాకు తెలుసు

**నా జోలికి వస్తే మీ బాగోతాలు బయటపెడతా: ఎంపీ అర్వింద్**



డిచ్‌పల్లి, ఫిబ్రవరి 21: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని హత్య చేయించింది ఎవరో తనకు తెలుసని, తన గురించి మాట్లాడితే ఆ చిట్టా విప్పుతానని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి హెచ్చరించారు. నిజామాబాద్‌లో బుధవారం నిర్వహించిన బీజేపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో అర్వింద్ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నేతలు వ్యక్తిగతంగా తనపైన, పార్టీ నేతలపైన తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తన జోలికొస్తే కాంగ్రెస్ నేతల బాగోతం బయటపెడతానని, వైఎస్‌ను హత్య చేసింది ఎవరో పేర్లతో సహా వెల్లడిస్తానని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మూడు నెలల్లోనే రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. అభివృద్ధి చేయకుండానే బీజేపీ నాయకులను, ప్రధాని మోదీని విమర్శిస్తూ వ్యక్తిగతంగా దిగజారడం సరైన పద్ధతి కాదని చెప్పారు. తనపై, తన కార్యకర్తలపై ఎలాంటి ఆరోపణలు చేసినా మున్ముందు సహించేది లేదని హెచ్చరించారు.